జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 90 విశాఖపట్నం | బుధవారం 22 నవంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

ప్రజాపాలన దినపత్రికలో

పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500

కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600

Contact : 8886022523, 9000621111, 9948725373

## ఓఎన్జీసీ పైపు లైన్ ద్వారా నష్టపోతున్న

# మత్స్యకారులకు నిధులు విడుదల

## బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్ము జమ చేసిన జగన్



తాడేపల్లి : ఓఎన్జీసీ పైపులైన్ ద్వారా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు వర్చువల్‌గా డబ్బు విడుదల చేశారు ఏపి ముఖ్యమంత్రి జగన్ .. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్ము జమ చేశారు. కాగా, భారీ వర్షాల కారణంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇవాళ్టి సూళ్లూరుపేట నియోజకవర్గం పర్యటన వాయిదా పడింది.. అయితే, సూళ్లూరుపేట వేదికగా తలపెట్టిన కార్యక్రమాన్ని తాడేపల్లి నుంచి కొనసాగించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని సూళ్లూరుపేటలో జరుపుకోవాలని అనుకున్నాం. వర్షాల తాకిడి వల్ల అక్కడికి చేరుకొనే పరిస్థితి లేక పోస్ట్ పోన్ చేసుకున్నాం. కానీ, మనం ఇవ్వాలనుకున్న, చేయాలనుకున్న ఆర్థిక సాయం ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఓఎన్జీసీ పైపు లైన్ ద్వారా నష్టపోతున్న మత్స్యకారులందరికీ ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం అన్నారు. తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద పులికాట్ సరస్సు ముఖద్వారాన్ని పూడిక తీసి, తెరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలనుకున్నాం. ఆ కార్యక్రమం వీలునుబట్టి ఈ నెలాఖరులోనో, వచ్చే నెలలోనో చేపడతామని ప్రకటించారు సీఎం వైఎస్ జగన్. మరోవైపు, ఓఎన్జీసీ పైపులైన్ నిర్మాణం వల్ల, జరుగుతున్న తవ్వకాల వల్ల ఉభయ గోదావరి జిల్లాల్లో, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 16,408 మంది మత్స్యకారుల కుటుంబాలకు, కాకినాడ జిల్లాలో మరో 7 వేల 50 మంది, మొత్తంగా 23,458 మంది మత్స్యకారుల కుటుంబాలకు కలిగిన నష్టాన్ని భర్తీ చేస్తున్నాం అని తెలిపారు సీఎం జగన్.. నెలకు రూ. 11,500 చొప్పున చెల్లించే ఈ కార్యక్రమంలో ఓఎన్జీసీతో మాట్లాడాం.. వారి తరఫున ఓఎన్జీసీతో మాట్లాడి 3 దశల్లో 323 కోట్లు నష్టపరిహారం ఇప్పటికే ఇప్పించాం. 4వ విడత ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు రూ. 161 కోట్లు పరిహారం ఈరోజు ఇక్కడి నుంచి నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమం జరుగుతోందని తెలిపారు.

# జమిలితో అందరికీ మేలు



రాయబరేలి: 'ఒకే దేశం-ఒకే ఎన్నిక'కు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ మద్దతు పలికారు. జమిలి ఎన్నికలు దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశమని, ఏ పార్టీకైనా దీనితో ప్రయోజనమేనని అన్నారు. జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీకి రామ్‌నాథ్ కోవింద్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలిలో మంగళవారంనాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఏకకాలంలో ఎన్నికలకు (జమిలి) అన్ని గుర్తింపు పొందిన పార్టీలతోనూ తాను మాట్లాడామని, వారి సలహాలు, సూచనలు తీసుకున్నామని చెప్పారు. ప్రతి రాజకీయ పార్టీ ఏదో ఒక సమయంలో జమిలి ఎన్నికలను మద్దతు తెలిపాయని అన్నారు. జమిలి ఎన్నికలు దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశమని, ఇందుకు అన్ని పార్టీలు నిర్మాణాత్మకంగా మద్దతు తెలపాలని మాజీ రాష్ట్రపతి కోరారు. జమిలి ఎన్నికలతో డబ్బు ఆదా అవుతుందని, దానిని అభివృద్ధి పనులకు ఉపయోగించడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే విషయాన్ని అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా సిఫారసులు అందజేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వం 8 మంది సభ్యులతో కూడిన అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ తొలి సమావేశాన్ని సెప్టెంబర్ 23న రామ్‌నాథ్ కోవింద్ నిర్వహించారు. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా, న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజ్యసభలో మాజీ విపక్ష నేత గులాం నబీ ఆడాద్, ఆర్థిక కమిషన్ మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, మాజీ లోక్‌సభ సెక్రటరీ జనరల్ సుభాష్ సి కస్యప్, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారి, ప్రముఖ న్యాయవాది హరీష్ సాల్వే ఈ వర్చువల్ మీటింగ్‌లో పాల్గొన్నారు. కాగా, జమిలీ ఎన్నికలు 2024లో నిర్వహించడం సాధ్యం కాదని లా కమిషన్ వర్గాలు తెలిపాయి. 2029 లోక్‌సభ ఎన్నికలతో కలిపి అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించేందుకు ఒక ఫార్ములాను కమిషన్ రూపొందించే పనిలో ఉన్నట్టు చెబుతున్నారు. గతంలో 1951-52, 1957, 1962, 1967లో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించినప్పటికీ, 1968,1969లో కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు, 1970 డిసెంబర్‌లో లోక్‌సభ రద్దవడంతో ఎన్నికలు వేర్వేరుగా నిర్వహించారు.

# టన్నెల్ చిక్కుకుపోయిన కార్మికుల దృశ్యాలు విడుదల



డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్ టన్నెల్‌లో చిక్కుకుపోయిన కార్మికులంతా క్షేమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. నవంబర్ 12న నిర్మాణంలో ఉన్న టన్నెల్ కూలిపోవడంతో .. 41 మంది కార్మికులు అందులో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. పది రోజులుగా వారిని బయటకు తీసేందుకు సహాయక సిబ్బంది యత్నిస్తున్నారు. కాగా, సోమవారం రాత్రి వీరు చిక్కుకున్న ప్రదేశంలోకి ఆరు అంగుళాల వ్యాసం ఉన్న గొట్టాన్ని పంపించారు. ఆ పైప్‌లో ఎండోస్కోపీ తరహా కెమెరాను ఉంచారు. క్యాప్‌లు, డ్రస్‌లతో ఉన్న కార్మికులు కెమెరాలో కనిపించారు. తాము బాగానే ఉన్నామని చెప్పేందుకు యత్నిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. కెమెరా ముందుకు వచ్చి వాకీ టాకీ ద్వారా మాతో మాట్లాడండి అని ఓ అధికారి వారిని కోరడం వినిపిస్తోంది. సోమవారం రాత్రి ఈ గొట్టం ద్వారా కిచిడీ, ఇతర ఆహార పదార్థాలను పంపించారు. కార్మికులకు త్వరలో మొబైల్స్, ఛార్జర్లను పైపు ద్వారా పంపిస్తామని రెస్క్యూ ఆపరేషన్స్ ఇన్‌ఛార్జ్ కల్నల్ దీపక్ పాటిల్ తెలిపారు. కొండరాళ్లు విరిగి పడటం, స్థలాకృతి, రాళ్ల స్వభావం కారణంగా గత కొన్ని రోజులుగా కార్మికులను రక్షించే ప్రయత్నాలు విఫలమవుతున్నాయని అన్నారు. చిక్కుకున్న కార్మికులను చేరుకునేందుకు ఐదంచెల కార్యచరణ ప్రణాళికను రూపొందించామని, ఒక్కో ఆపరేషన్‌ను ఐదు ఏజన్సీలకు అప్పగించామని చెప్పారు. ప్రధాన సొరంగం కుడి, ఎడమ వైపు నుండి రెండు సొరంగాలు తవ్వుతున్నామని, సొరంగంపై నుండి కూడా డ్రిల్లింగ్ చేస్తున్నామని చెప్పారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, బిఆర్‌ఒ, ఐటిబిపి తో సహా పలువురు సహాయక చర్యల్లో పాల్గన్నారు. డిఆర్‌డిఒ నుండి రోబోటిక్స్ బృందం కూడా అక్కడికి చేరుకుందని, త్వరలోనే కూలీలంతా క్షేమంగా బయటకు వస్తారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



### కూలిన వంతెన..
### తప్పిన ప్రమాదం..

అనంతపురం: ఓ వాహనం వెళ్తున్న సమయంలో వంతెన కూలిపోయిన ఘటన అనంతపురం జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని కణేకల్లు మేజర్ గ్రామ పంచాయతీ మజరా ప్రాంతం గంగులపురం-కణేకల్లు టౌన్ కు వారధిగా ఉన్న కణేకల్లు చిక్కణ్ణేశ్వర చెరువు ఔట్ ఫాల్ రెగ్యులేటర్ హెచ్ఎల్సీ అక్విడెక్ట్ అకస్మాత్తుగా కూలి పోయింది. వడ్ల లోడ్ తో ఐచర్ వ్యాన్ వెళ్తున్న సమయంలో రెగ్యులేటర్ కూలింది. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. వ్యాన్ డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది.

# సంధికి సిద్ధమవుతున్న హమాస్



హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియే

దోహా : గత నెల అక్టోబర్ 7వ తేదీ ప్రారంభమైన ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధపోరు నేటికీ కొనసాగుతోంది. ఈ యుద్ధం వల్ల చిన్న, పెద్ద... వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌తో సంధికి సిద్ధమైనట్లు హమాస్ హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియే మంగళవారం ప్రకటించారు. ఈ మేరకు ఆయన తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. ఈ సందర్భంగా 'మేము సంధిపై ఒప్పందానికి చేసుకునే ఆలోచనలో ఉన్నాము' అని ఇస్మాయిల్ తన పోస్టులో పేర్కొన్నారు. ఖతార్ మధ్యవర్తిత్వంలో ఇరుదేశాల మధ్య సంధికి చర్చలు జరుగుతున్నాయి. ఆదివారం ఖతార్ ప్రధాన మంత్రి మహ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ తాత్కాలిక కాల్పుల విరమణ దిశగా చర్చలు జరిగాయని.. కాల్పుల విరమణకు ప్రతిఫలంగా కొంతమంది బంధీలను విడుదల చేయాలని అనుకున్నప్పటికీ అది ఆచరణాత్మక సమస్యలపై ఆధారపడి ఉందని ఆయన తెలిపారు. అయితే ఈ ఒప్పందంలో ఐదురోజుల సంధి ఉంటుందని, కాల్పుల విరమణ మరియు దక్షిణ గాజాపై ఇజ్రాయెల్ వైమానిక కార్యకలాపాలు పరిమితం చేసేందుకు ఈ సంధిలో ప్రధాన అంశాలుగా ఉండనున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. బహుశా 50 నుండి 100 మంది ఇజ్రాయెల్ బందీల విడుదలకే ఈ సంధి జరగనుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే ఈ ఒప్పందం ప్రకారం.. ఇజ్రాయెల్ జైళ్ల నుంచి దాదాపు 300 మంది పాలస్తీనియన్లు విడుదల కానున్నారు. విడుదలయ్యే వారిలో మహిళలు, పిల్లలు కూడా ఉన్నారు.కాగా, అక్టోబర్ 7వ తేదీన హమాస్ గ్రూప్ దాడి చేసి దాదాపు 240 మంది ఇజ్రాయిలీలను బంధీల్ని చేసింది. ఈ బంధీలను విడుదల చేయడానికే ఒప్పందం కుదుర్చుకోవడానికే కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇరు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం వల్ల దాదాపు 13 వేల మందికిపైగా మృతి చెందారని గాజాలోని హమాస్ ప్రభుత్వం వెల్లడించింది.

## రూ.752 కోట్ల
## ఆస్తులను జప్తు చేసిన ఈడీ




న్యూఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ కేసు లో మనీ లాండరింగ్ కింద రూ. 751.9 కోట్ల విలువచేసే ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసింది. ఈడీ అటాచ్ చేసిన ఆస్తులలో ఢిల్లీ, ముంబైలోని నేషనల్ హెరాల్డ్ హౌస్‌లు, లక్నోలోని నెహ్రూ భవన్ కూడా ఉన్నాయి. అసోసియేట్ జర్నల్స్‌కు చెందిన ఈ ఆస్తుల విలువ రూ. 752 కోట్లు ఉంటుందని ఈడీ వర్గాలు తెలిపాయి. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌ను యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ మోసపూరితంగా సొంతం చేసుకుందని ఈడీ అభియోగంగా ఉంది. మనీ లాండరింగ్ కింద కేసు విచారణ జరుగుతోంది. ఈ కేసులో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీని ఏజెన్సీ ఇప్పటికే ప్రశ్నించింది. అయితే, మనీలాండరింగ్ జరిగినట్టు కానీ, మానిటరీ ఎక్స్ఛేంజ్ జరిగిందనటానికి కానీ ఎలాంటి సాఖ్యాలు లేవని కాంగ్రెస్ చెబుతోంది. రాజకీయ కక్షతోనే దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తోంది.

## బాధితులకు అన్ని విధాలా
## అండగా ఉంటాం..: ఎంపీ జీవీఎల్



విశాఖపట్నం, నవంబర్ 21 : విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాద ఘటనలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు కేంద్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలా ఆదుకుంటామని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహరావు అన్నారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. విష్ణుకుమార్‌రాజు, స్థానిక నాయకులు కేంద్ర ఫిషింగ్ శాఖ అధికారులతో కలసి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేంద్రానికి కేంద్ర మత్స్యశాఖ అధికారులతో సమావేశమై త్వరగా పూర్తిస్థాయిలో సమగ్ర నివేదికను పంపాలని కోరారు. కేంద్ర మత్స్యశాఖ మంత్రి పురుషోత్తం రూపాలా విశాఖ బోట్ల అగ్ని ప్రమాద దుర్ఘటనపై స్వయంగా పరిశీలించి క్షేత్రస్థాయి నివేదిక అందించాలని కోరిన నేపథ్యంలో తాను స్వయంగా ఈ ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించానని, సెంట్రల్ మినిస్టర్ సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఫిషరీస్ నాటికల్ అండ్ ఇంజనీరింగ్ ట్రైనింగ్ యూనిట్ అధికారులతో సమావేశమై కోరారు. జరిగినటువంటి నష్టంపై పూర్తిస్థాయి నివేదికను తయారు చేయవలసిందిగా బాధితులకు వీలైనంత ఎక్కువగా లబ్ధి చేకూర్చేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డిప్యూటీ డైరెక్టర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA CLUB

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme

Your valuable money is Double in 7 Years

Minimum 10,000/- and above

SPS

సంవత్సరానికి 11.00% వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

రూ. 1,00,000/- రూ. 11,000/-

రూ. 5,00,000/- రూ. 55.000/-

రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675

తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016

తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.

E-mail:snehamacsltd@gmail.com

# బాదంపహార్ రైల్వే స్టేషన్ నుండి మూడు కొత్త రైళ్లను జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్రపతి

## కొత్త రాయరంగపూర్ పోస్టల్ డివిజన్‌ను ప్రారంభం, రాయరంగపూర్ పోస్టల్ డివిజన్ యొక్క స్మారక ప్రత్యేక కవర్ విడుదల బాదంపహార్ రైల్వే స్టేషన్ పునరభివృద్ధి కోసం పునాది రాయి వేసిన రాష్ట్రపతి



ఒడిశా ప్రజాపాలన ప్రతినిధి: గౌరవ భారత రాష్ట్రపతి, శ్రీమతి ద్రౌపది ముర్ము గారు ఒడిశాలోని బాదంపహార్ రైల్వే స్టేషన్ నుండి మంగళవారం రోజున మూడు కొత్త మెము రైళ్లను బాదంపహార్ – టాటానగర్, బాదంపహార్ – రూర్కెలా వీక్లీ ఎక్స్‌ప్రెస్‌బీ మరియు బాదంపహార్ – షాలిమార్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ను జెండా ఊపి ప్రారంభించారు. అదేవిదంగా ఆమె కొత్త రాయంగ్‌పూర్ పోస్టల్ డివిజన్‌ను కూడా వర్చువల్ గా ప్రారంభించారు . దీంతోపాటు రాయంగ్‌పూర్ పోస్టల్ డివిజన్ యొక్క స్మారక ప్రత్యేక కవర్ విడుదల చేసారు . ఈ సందర్భంగా బాదంపహార్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. ఏ ప్రాంతమైనా అభివృద్ధి అనేది ఆ ప్రాంతం కనెక్టివిటీపై ఆధారపడి ఉంటుందని అన్నారు. అది రైలు, రోడ్లు లేదా తపాలా సేవలు ఇలా ఏవైనా కావొచ్చని ఆమె పేర్కొన్నారు . ఈ సేవలన్నీ ప్రజల జీవితాలను మరింత సులభతరం చేస్తాయన్నారు . మంగళవారం ప్రారంభించిన మూడు రైళ్లు జార?ండ్ మరియు పశ్చిమ బెంగాల్ వంటి పొరుగు రాష్ట్రాలకు ప్రయాణించడానికి స్థానికులకు ఎంతో సహాయపడతాయని ఆమె అన్నారు. ఒడిశాలోని పారిశ్రామిక పట్టణం రూర్కెలాను సందర్శించడంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగదని ఆమె తెలిపారు. సెల్‌ఫోన్‌లు, కొరియర్ సేవల ట్రెండ్ పెరుగుతున్నప్పటికీ ఇండియా పోస్ట్ తన ఔచిత్యాన్ని కోల్పోలేదని రాష్ట్రపతి అన్నారు. రాయంగ్‌పూర్‌లో కొత్త పోస్టల్ డివిజన్ ప్రారంభోత్సవం ఈ ప్రాంతానికి ఒక ముఖ్యమైన కార్యక్రమని , ఈ ప్రాంత ప్రజలు ఇప్పుడు తపాలా సేవలను సులభంగా పొందగలుగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. గిరిజన వర్గాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతున్నదని గౌరవ రాష్ట్రపతి తెలిపారు. 2013-14 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌తో పోలిస్తే ప్రస్తుత బడ్జెట్‌లో దాదాపు మూడు రెట్లు పెరిగాయని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి లేకుండా సమ్మిళిత అభివృద్ధి అసంపూర్ణమని అన్నారు. అందుకే గిరిజన సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు . గిరిజన యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్వీయ అభివృద్ధి కి సొంత ప్రయత్నం కూడా అవసరమని ఉద్ఘాటించారు. యువత తమ జీవితంలో ముందుకు సాగేందుకు ప్రయత్నిస్తూనే ఉండాలి అని అన్నారు .పీవీటీజీల అభివృద్ధికి ప్రభుత్వం ఈ ఏడాది జనజాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా పీఎం జన్మన్ (పీఎం-జంజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్)ను ప్రారంభించిందని రాష్ట్రపతి తెలిపారు. గిరిజన సోదర సోదరీమణుల ప్రగతికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని అన్నారు. ఈ అమృత్‌కాల్ కార్యక్రమం ప్రజలను అభివృద్ధితో అనుసంధానం చేస్తుందని మరియు అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క లక్ష్యాన్ని సాధించడంలో కూడా ఇది ఎంతో సహాయపడుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం గౌరవ రాష్ట్రపతి బాదంపహార్ – షాలిమార్ ఎక్స్‌ప్రెస్‌లో బదంపహార్ నుండి రాయిరంగపు వరకు ప్రయాణించారు.

## చదరంగ పోటీలలో డా॥ కె.కెఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ



గుడివాడ : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను భాగంగా జరిగిన చదరంగం పోటీలలో గుడివాడ డా॥ కె.కె ఆర్ గౌతమ్ విద్యార్థులు పి.యువ, జి.రామ్‌చరణ్, ఎం.దియాన్‌సుధాన్ష్, జి.దినేష్‌వర్మలు ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానలో విజయం సాధించినట్లు ప్రిన్సపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానంలో సాధించనట్లు తెలిపారు. అనతరం విద్యార్థులు, కోచ్ స్వర్ణలతలను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పలువురు అభినందించారు.

## విజయవాడలో జరిగే 48గంటల మహాధర్నాను విజయవంతం చేయండి :సిపియం




గుడివాడ : కేంద్ర బిజెపి ప్రభుత్వ కర్షక కార్మిక సామాన్య ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 27 28 తేదిలలో విజయవాడలో జింఖానా గ్రౌండ్లో 48 గంటలు జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని సిపియం నాయకులు ఆర్‌సిపి రెడ్డి, రైతుసంఘం జిల్లా నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరావు, నీలం మురళీకృష్ణరెడ్డి, సొంటి ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 540 రైతు సంఘాలు, 11 కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్తా అధ్వర్యంలో విజయవాడలో మహాధర్న జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ మహాధర్నాకు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## సిఏ కోర్స్‌లు చేయడం ద్వారా విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు : ఆడిటర్ ప్రసాద్



గుడివాడ : సి.ఏ కోర్స్ చేయడం ద్వారా విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు పొందవచ్చని ప్రముఖ ఆడిటర్ ఎం.ఆర్ ప్రసాద్ సూచించారు, మంగళవారం ఏలూరురోడ్డు లోని ఫాదర్ బియ్యాకి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇంటర్నేషనల్ వాపు చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అడిటర్ ఎంఆర్ ప్రసాద్ సిఏ కోర్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అతి తక్కువ ఖర్చుతో సి.ఏ కోర్సును పూర్తి చేసి ఉపాధి అవకాశాలు ఏ విధంగా పొందలో తెలిపారు. ఈ అనతరం పాఠశాల హెచ్.ఎం సిస్టర్ గూడపాటి జయమ్మను ది ఇంటర్నేషనల్ వరల్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సభ్యులు సత్కరించారు.

## అనుమతులు లేని లేఅవుట్, భవనాలపై చర్యలు ఉంటాయి: కృష్ణ సింగ్



పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి: కడప జిల్లా పోరుమామిళ్ల, రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలో అనుమతులు లేని భవనాలు అనుమతులు లేని లేఔట్ లు అధికంగా ఉన్నాయని, వాటిని గుర్తించి అనుమతులు పొందే లాగా చేయాలని, లేనిపక్షంలో వాటిని తొలగించడానికి వెనుకాడే ప్రసక్తి లేదని కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ కృష్ణ సింగ్ అన్నారు. ఆయన పోరుమామిళ్లలోని పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శులు సమావేశంలో మాట్లాడుతూ భవన నిర్మాణాలకు 300 చదలకు మీటర్ల వరకు పంచాయతీ కార్యదర్శి వద్ద, ఆపై భవనములకు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా లేవట్ల అనుమతులను తీసుకోవాల్సిందిగాసూచించారు. లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలలో దూసుకు వెళుతున్న తెలుగుదేశం పార్టీ యువ నేత మాడా సుబ్రహ్మణ్యం



బాపట్ల, నవంబర్ 20, ప్రజా పాలన : బాపట్ల నియోజకవర్గ పరిధిలోని,కర్లపాలెం మండలం నల్లమోతులవారి పాలెం సర్పం చ్,తెలుగుదేశంపార్టీ యువనేత మాడా సుబ్రహ్మణ్యం, సామాజి క సేవా కార్యక్రమాలలో దూసు కు వెళుతూ, ప్రజోపకరమైన సేవా కార్యక్రమాలు నిర్వహి స్తూ, పార్టీలకతీతంగా,ప్రజలం దరి ఆదరాభిమానాలు చూర గొంటున్నారు. ఈశ్వరుని అనుగ్రహం, ఆశీస్సులతో, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, కార్తీక మాసంలో ప్రత్యేకించి భక్తులకు, అన్న సమారాధన సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని, టిడిపి యువనేత మాడ సుబ్ర హ్మణ్యం తెలిపారు. తెలుగుదే శం పార్టీ అధికారంలోకి రావట మే లక్ష్యంగా, నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయటమే ధ్యేయంగా, తన శాయశక్తులా కృషి చేస్తున్నాన ని,సుబ్రహ్మణ్యం స్పష్టంచేశారు. కార్తీక మాసం పూర్తయ్యేంత వరకు, సూర్యలంక బీచ్ వద్ద, భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాలను కొనసాగిస్తా మన్నారు. అలాగే నవంబర్ 1 నుండి 20వ తేదీ వరకు, క్రైస్త వ సోదరుల కోసం ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## కరువు తాండవం చేస్తున్న కనికరించని ప్రభుత్వం

### తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, నవంబర్ 21, ప్రజాపాలన : రాష్ట్రంలో కరువు విలయ తాండవం చేస్తుందని, రైతుల పట్ల ప్రభుత్వానికి కనికరం లేదని, తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. బాపట్ల పార్లమెంటు తెలుగు రైతు అధ్య క్షునిగా, సంతనూతలపాడు నియోజకవర్గానికి చెందిన నెప్పలి సుబ్బారావును నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, తెలుగు రైతు సంఘం అన్నదాతలను చైతన్యం చేసి, రైతాంగ సమస్యలపై పోరాటం సాగించాలన్నారు. అనావృష్టి పరిస్థితుల్లో, అన్నదాతలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. పుష్కలంగా నీటివనరులు ఉన్నా, వాటిని వినియోగించుకోవడంలో, రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు. చేతికొచ్చిన పంటలు నిలువునా ఎండిపోతుంటే, అన్నదాతల ఆక్రందనలు మిన్నంటుతున్నాయన్నారు. సరైన ప్రణా ళిక, అవగాహన లేక, నీళ్లన్నీ సముద్రం పాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగున్నఏళ్ళ వైసీపీ ప్రభుత్వపాలనలో, సాగునీటి షెడ్యూ లు విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. రైతులకు ఆరుతడి పంటలపై, చైతన్యం కల్పించాల్సిన ప్రభుత్వం, తమకేమీ పట్టినట్లు వ్యవహరించిందని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వంలో రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. మాగాణిభూములు నిలువునా ఎండిపోతున్నా, ప్రభుత్వయంత్రాం గంగాని, ప్రభుత్వం గాని, ప్రభుత్వ పెద్దలు కానీ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. రైతాంగాన్ని ఇబ్బందులు గురిచేసిన, ఈ ప్రభుత్వానికి త గిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. దేశానికి అన్నంపెట్టే అన్నదాతల పట్ల ఈ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. తక్షణమే అన్న దాతలను ఆదుకునేందుకు వర్షాభావ పరిస్థితులు తక్కువ ఉన్న అన్ని జిల్లాలను, కరువు జిల్లాలుగా ప్రకటించి, తక్షణ సాయం అందించాలని డిమాండ్ చేశారు. అన్నదాతలు సంతోషంగా ఉంటేనే, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు.

**తెలుగురైతు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షునిగా సుబ్బారావు**

తెలుగు రైతు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షునిగా, సంతనూతలపాడు నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత నెప్పలి సుబ్బారావు ను నియమించినట్లు, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు ఆయన నియామక ఉత్తర్వులను, సుబ్బారావు కు అందజేసి, అభినందనలు తెలిపారు. సంతనూతలపాడు మండలం, గుమ్మళంపాడు గ్రామానికి చెంది న సుబ్బారావు, పార్టీ ఆవిర్భావంనుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారన్నారు. గతంలో పిఎసిఎస్ ప్రెసిడెంటుగా, పంచాయితీ సర్పంచ్ గా, ఏ.పి.టి.జి.ఎస్.డైరెక్టరుగా పలు పదవులు నిర్వహించి, ఆ పదవుల కే గౌరవం తెచ్చారన్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యునిగా, ఉపాధ్యక్షునిగా పార్టీకి సేవలు అందించారన్నారు. రైతు సమస్యల పై అవగాహన ఉన్న సుబ్బారావు ని, తెలుగురైతు అధ్యక్షు ని గా నియమించామన్నారు. రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని, సుబ్బారావుకు ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. పార్టీ అభ్యున్నతికి, పదవులకు వన్నె తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా సుబ్బారావుకు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగుదేశంపార్టీ అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలి: టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, నవంబర్ 21, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ అభ్యున్నతే లక్ష్యంగా పని చేయాలని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. క్రిస్టియన్ సెల్ పర్చూరు నియోజకవర్గ అధ్యక్షునిగా నియమితులైన, మార్టూరుకు చెందిన తుమ్మల వెంకట్రావు, మార్టూరు మండల నాయకులతో కలిసి, ఎమ్మెల్యే ఏలూరిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ,చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేవరకు, ప్రతి కార్యకర్త అహర్నిశలు శ్రమించాలన్నారు. ప్రతి నాయకుడు పదవులకు వన్నెతెచ్చేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తుకు, పునర్నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ ఆవశ్యకత ఉందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కర్తవ్యంగా పాటుపడాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్య మన్నారు.

– నిజాయితీకి నిలువెత్తు రూపం చంద్రబాబు

నిజాయితీకి నిలువెత్తు రూపం చంద్రబాబు అని, అక్రమ కేసులతో చంద్రబాబుకు అవినీతిమరకలు అంటించలేరని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడం హర్షణీయమన్నారు. చంద్రబాబు ఇక ప్రజా క్షేత్రంలో ఉండబోతున్నారన్నారు. ప్రజల్లో చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక, వైసిపి అక్రమ కుట్రలకు పాల్పడింద న్నారు. ఎన్నికల్లో నేరుగా ఎదుర్కోలేక, అక్రమ కేసులు బనాయించి,చంద్రబాబును జైళ్లలో ఉంచాలని అనుకున్నారని,చివరకు కోర్టులో న్యాయం గెలిచిందన్నారు. అసత్యంపై యుద్ధం ఆరంభమైందన్నారు. చంద్రబాబు కడిగిన ముత్యమే అన్నారు. చంద్రన్న నీతి, నిజాయతీ, వ్యక్తిత్వం తలె త్తుకుని నిలబడిందన్నారు. 50 రోజులైనా కుట్రకు పాల్పడిన వారు, ఒక్క ఆధారమూ కోర్టు ముందు ఉంచలేక పోయారన్నారు. కుట్రలు, కుతంత్రాలు, న్యాయం ముందు బద్ధలయ్యాయన్నారు. వైసీపీనేతల్లో వణుకు మొదలైందన్నారు.

## అధైర్యపడవద్దు.., అండగా ఉంటాం: ఎమ్మెల్యే బలరామ్



చీరాల, నవంబర్ 21, ప్రజాపాలన : అధైర్యపడవద్దు.., అండగా ఉంటామని, రమణారెడ్డికి, ఆయన కుటుంబ సభ్యులకు, చీరాల ఎమ్మెల్యే కరణం. బలరామ కృష్ణమూర్తి భరోసా కల్పించారు. ఇటీవల చీరాల బైపాస్‌లో రోడ్డుప్రమాదానికి గురై, తీవ్రంగా గాయాలపాలై, ఒంగోలు సంఘ మిత్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న,వ్యవసాయ సలహా మండలి (ఆర్.బి.కె) చైర్మన్ కావూరి రమణారెడ్డిని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కలిసి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకొని,అధైర్యపడవద్దు.., అండగా ఉంటామని, భరోసా కల్పిం చారు. ధైర్యంగా ఉండమని, కుటుంబసభ్యులను ఓదార్చారు. రమణారెడ్డి ఆరోగ్య పరిస్థితిని, వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను ఎమ్మెల్యే బలరామ్ కోరారు.

## వారతిప్పలో తెదేపా భవిష్యత్తుకు గ్యారంటీ



మొగల్తూరు, నవంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ బాబు ష్యూరిటీ కార్యక్రమం మంగళవారం నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం వారతిప్ప గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో చంద్రబాబు నాయుడు అమలు చేయనున్న పథకాలను ప్రజలకు వివరించి భవిష్యత్తు గ్యారంటీ బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడులు మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నా, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కావాలన్నా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమని రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం చేకూర్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మొగల్తూరు మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, పాల రాంబాబు, మల్లాడి మూర్తి, మొగల్తూరు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబుపై ఆధారాలు లేని ఆరోపణలు తగవు



భీమవరం, నవంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :చంద్రబాబుకు బెయిల్ మంజూరైన సందర్భంగా భీమవరం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేనపార్టీల ఆధ్వర్యంలో స్థానిక తెదేపా కార్యాలయంలో ఇరు పార్టీ నాయకులు కేకును కట్ చేసి హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ప.గో.జిల్లా టిడిపి అధ్యక్షురాలు, నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ నిధుల కుంభకోణం జరిగిందని జగన్ ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేసి 54 రోజులు జైలులో పెట్టడం అన్యాయమని ఆధారాలు లేని ఆరోపణలు తగవని అన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి మెంటే పార్థసారథి మాట్లాడుతూ స్కిల్ స్కాం కేసులో నిధులను తెదేపా ఖాతాలకు మళ్లించినట్లు ఆధారాలు లేవని ఏపీ సిఐడి దర్యాప్తు లోపాలమయమని ఏపీ హైకోర్టు వెల్లడించడం ద్వారా జగన్ కక్షపూరితంగా చంద్రబాబును కేసులో ఇరికించడం వాస్తవంకాదా అని ప్రశ్నించారు. జనసేన నాయకులు వానపల్లి సూరిబాబు ధారపరెడ్డి విక్రమ్ మాట్లాడుతూ చంద్రబాబు నీతి నిజాయితీల గురించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు తెలుసునని చంద్రబాబును రాజకీయ కక్షతో జైలులో పెట్టడాన్ని వ్యతిరేకించిన పవన్ వెనుక జనసైనికులు కరివేపాకు మద్దతుగా నిలుస్తామన్నారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నియోజకవర్గ తెదేపా, జనసేన పార్టీల నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీల భవిష్యత్తు బాగుండాలంటే జగన్ రెడ్డిని గద్దె దించాల్సిందే..

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి.): స్వతంత్ర భారత దేశ చరిత్రలో జగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో జరిగినంత ద్రోహం, దగా, దాడులు, అరాచకాలు, హత్యలు బ్రిటీష్ పాలనలో కూడా చోటు చేసుకోలేదని బీసీ నేతలు ధ్వజమెత్తారు. నరసరావుపేట పట్టణంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో 'బీసీలకు ప్రభుత్వ అన్యాయం పై ఐక్యపోరాటం' రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ గౌరవాధ్యక్షులుగా హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి పర్యవేక్షణలో,పల్నాడు బీసీ సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమానికి వచ్చిన నేతలను ఆకర్షించింది. నాలుగున్నర సంవత్సరాలుగా బీసీలకు జరిగిన అన్యాయం వివరిస్తూ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. రద్దు చేసిన పథకాలు,దారి మళ్లించిన నిధులు,హత్యలు గురించి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. నరసరావుపేట నియోజకవర్గ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిచ్చిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో బీసీలపై దాడులు, దౌర్జన్యాలు తీవ్రమయ్యాయని ధ్వజమెత్తారు. జగన్ పాలనలో బీసీలు బిక్కుబిక్కుమంటూ బతికే పరిస్థితి కల్పించారన్నారు. వాలంటీర్లతో వేధింపులకు దిగే జగన్ రెడ్డి,బీసీల గురించి మాట్లాడే అర్హత ఉందా అన్నారు. కార్పొరేషన్లు ఏర్పాటు చిసినా, రూపాయి నిధులివ్వలేదు. మరి 56 కార్పొరేషన్లు ఎవరి కోసం ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. అక్రమ కేసులు పెట్టి బీసీలను దగా చేసే జగన్ రెడ్డిని ఓడించేందుకు బీసీలంతా ఏకమై ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జగన్ రెడ్డి వెన్నులో వణుకు మొదలైందని డాక్టర్.నూకసాని బాలజీ ఎద్దేవా చేశారు. నేతి బీరలో నెయ్యి లేనట్లే.. జగన్ రెడ్డి పాలనలో సామాజిక న్యాయం కరువైందన్నారు. సామాజిక యాత్ర పేరుతో రోడ్డెక్కిన వైసీపీ నేతలకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు చీకొట్టారన్నారు. అసలు వారికి యాత్రలు చేసే అర్హత ఉందా అని ప్రశ్నించారు. పూలే, అంబేద్కర్ ఆశయాల మేరకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. బీసీల సాధికారత తెలుగుదేశం పార్టీతో మాత్రమే సాధ్యం అన్నారు. పార్టీలో, ప్రభుత్వంలో, నామినేటెడ్ పదవుల్లో తెలుగుదేశం బీసీలకు అగ్రతాంబూలం ఇస్తే, జగన్ రెడ్డి మొత్తాన్ని రెడ్ల చేతుల్లో పెట్టడం బీసీలను అవమానించడం కాదా అని ప్రశ్నించారు. సలహాదారులు, యూనివర్శిటీ వీసీలు,రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లలో బీసీలకు ఎందుకు అవకాశాలు తగ్గించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో నరసరావుపేట నియోజకవర్గ బీసీ అభ్యర్థి చదలవాడ అరవింద బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. లితెలుగుదేశం పార్టీ క్రమశిక్షణా సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీలకు చెందిన దాదాపు 30 సంక్షేమ పథకాలు రద్దు చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, విదేశీ విద్య లాంటి పథకాలు రద్దు చేసి చదువులు దూరం చేశారు. కార్పొరేషన్లకు నిధులివ్వకుండా నిర్వీర్యం చేశారు. రిజర్వేషన్లు కుదించి రాజకీయంగా అణగదొక్కారు. నామినేటెడ్ పదవులు బీసీలకు ఇవ్వకుండా మోసం చేశారు. ఇలాంటి జగన్ రెడ్డి ఇప్పుడు బీసీలను మరసారి మోసం చేసేందుకు బస్సు యాత్ర అంటున్నాడని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. జగన్ రెడ్డి హయాంలో అత్యధికంగా నష్టపోయింది బీసీలు మాత్రమే. నాలుగున్నర సంవత్సరాలుగా 74 మందిని హత్య చేశారు. వేలాది మందిపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారు. నిదులు మళ్లించి, రిజర్వేషన్లు కుదించి ఏం ఉద్దరించారని సభలు పెడుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలు ఆక్రందనలు పెడుతుంటే.. జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. హత్యా రాజకీయాలకు పాల్పడే జగన్ రెడ్డిని గద్దె దించినపుడే బీసీలు అభివృద్ధి చెందుతారని తెలిపారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్ మాట్లాడుతూ..లి నాలుగున్నరేళ్ల నరకానికి స్వస్తి పలికేందుకు రాష్ట్రంలోని బీసీలంతా ఉమ్మడిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా జగన్ రెడ్డి నెరవేర్చలేదు. నిధులు లాక్కున్నారు. విధులు లాక్కున్నారు. అధికారాలు దూరం చేసి బస్సు యాత్రలు చేసేందుకు సిగ్గుపడాలని ఎద్దేవా చేశారు. దళిత బహుజన హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ బీసీల ఆక్రందనలు విని పరవశించే జగన్ రెడ్డికి అధికారంలో ఉండే అర్హత లేదన్నారు. తోట చంద్రయ్య, కంచర్ల జల్లయ్య లాంటి బీసీ బిడ్డల గొంతు కోసి చంపిన జగన్ రెడ్డికి బీసీ అనే పదం పలికే అర్హత కూడా లేదని మండిపడ్డారు. గతంలో అమలు చేసిన పథకాలన్నీ అమలు చేయాల్సిందే. కార్పొరేషన్లకు నిధులివ్వాలి. ఆదరణతో చేతివృత్తుల్ని ఆదరించాలి, చంద్రబాబు బీసీలకు అండగా నిలిస్తే.. జగన్ రెడ్డి బీసీల గొంతులు కోస్తున్నాడన్నారు. గౌడ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, తాతా జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ కుల వృత్తుల్ని జగన్ రెడ్డి అణచివేస్తున్నారు. గతంలో కుల వృత్తుల్ని ప్రోత్సహించేలా ఆదరణ పథకం తెచ్చారు. కార్పొరేషన్లకు నిధులిచ్చి స్వయం ఉపాధ ఇ కల్పించారు. కానీ జగన్ రెడ్డి పథకాలు రద్దు చేసి, నిదులు లాక్కుని బీసీ వర్గాల వెన్ను విరుస్తున్నారన్నారు.

బీసీ సంక్షేమ సంఘం నాయకుడు బాదుగున్నల శ్రీనివాసరావు,యామా మురళి మాట్లాడుతూ..లి బీసీ కులాలను జగన్ రెడ్డి తీవ్రమైన ద్రోహం చేశారు. హామీలిచ్చి అమలు చేయకుండా వాడుకుని వదిలేశారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులివ్వలేదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక కార్పొరేషన్లకు నిధులివ్వాలి, కులవృత్తుల్ని ప్రోత్సహించాలి. ఈ ప్రభుత్వం బీసీలపై దాడులు చేస్తూ జీవితాలను ఛిద్రం చేస్తున్నారు. ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీ సమస్యలను తెలుసుకోవాలనే ప్రయత్నం అభినందనీయం. బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు టీడీపీ ప్రోత్సహించింది. జగన్ రెడ్డి అణగదొక్కారు. బీసీలకు తెస్తామన్న రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో, కాంట్రాక్టుల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి. విదేశీ విద్య, పెళ్లి కానుకల వంటి పథకాలను పునరుద్ధరించాలి. రాజధానిలో ప్రతి కులానికీ ఎకరం స్థలం కేటాయించి హాస్టల్, స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలి. ఉచిత వైద్యానికీ తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమానికి యాదవ సంఘం నాయకులు కడియకోటి సుబ్బారావు, నూర్ బాషా నాయకులు ఖాసిం సైదా,రజక సంఘం నాయకులు ఉదయగిరి వెంకట స్వామి,నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు కొర్నెపాటి సంజీవరావు,గౌడ సంఘం నాయకులు యడ్లపల్లి ఏడుకొండలు, ఎంబీసీ నాయకులు బిజిలి వెంకట్రావు,వడ్డెర నాయకులు తన్నీరు ఆంజనేయులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కొలగాని నంద వీరప్రసాద్,భట్రాజ సంఘం నాయకులు బొగ్గరం ఆంజనేయరాజు,పెరిక సంఘం నాయకులు తోట వీరాంజనేయులు,వాల్మీకి సంఘం నాయకులు రామినేని సాయిబాబు,మేదర సంఘం నాయకులు జరిగే తిరుమల శ్రీనివాన్, తొగట సంఘం నాయకులు సూపోరి బాలయ్య, కృష్ణ బలిజ నాయకులు బత్తుల వెంకటేశ్వరులు, శాలివాహన సంఘం నాయకులు దుర్గా గణేష్, రజక సాధికార సమితి కన్వీనర్ రామకృష్ణ, మేదర సాధికార సమితి కన్వీనర్ ఏసుబాబు, దాసరి సాధికార సమితి కన్వీనర్ తుపాకుల అప్పారావు, భట్రాజ సాధికార సమితి కన్వీనర్ ఆంజనేయరాజు, నగరాల సాధికార సమితి కన్వీనర్ తిరుమలేసు, హెచ్.ఆర్.డి సభ్యులు వల్లెపు నాగేశ్వరరావు,బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పేరేపి ఈశ్వర్, నల్లమేక వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, జనసేన నాయకులు షేక్ అద్రుఫ్,మిరియం వెంకట సుబ్బమ్మ, బార్ అసోసియేషన్ సభ్యులు పూజ్యుల వెంకట కోటయ్య, ఎంఐఎం నాయకులు కరీముల్లా,సహా పలువురు నాయకులు, సంఘం నేతలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సొంతిల్లు కలిగి ఉండాలి: ప్రభుత్వ విప్ గ్రంధి



భీమవరం, నవంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :సమాజంలో ప్రతి ఒక్కరు సొంతిల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం బేతపూడి గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు మంగళవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఇంటి స్థలాల పట్టాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి పైగా పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరుచేసి పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇంటి నిర్మాణానికి లక్షా 80 వేల రూపాయల నిధులను ఉచితంగా ఇవ్వడంతో పాటు బ్యాంకులనుండి 35 వేల వరకు రుణాలను ఇప్పించడం జరుగుతుందని అన్నారు. అర్హులకు ఎప్పటికప్పుడు సంక్షేమ పథకాలను నిర్ణీత కాలంలో అందించే విధంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకోవడానికి లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేదని వలంటీర్లే మీఇంటికి స్వయంగా వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తారని అన్నారు. భీమవరం నియోజకవర్గంలో సుమారు12 వేల మందికి పైగా పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరుచేసి పట్టాలు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. తొలివిడతగా ఎక్కువశాతం మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేసుకుంటున్నారని స్థలం పొందిన లబ్ధిదారులు త్వరిత గతిన గృహ నిర్మాణాలు చేసుకుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, తాను ఎంతో సంతోషపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వై. రవి కుమార్, పార్టీ నాయకులు కడియం వెంకటేశ్వరరావు, కొట్టి కుటుంబరావు, బుంగ ప్రహ్లాదుడు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి:కడప జిల్లా పోరుమామిళ్ల మండలం కృష్ణం పల్లె గ్రామం నందు పేకాట ఆడుతున్న ఐదు మంది పేకాటరాయులను పోరుమామిళ్ల ఎస్ఐ మంగళవారం అరెస్టు చేయడం జరిగిందన్నారు ,ఎస్సై మల్లికార్జున రెడ్డి, మాట్లాడుతూ వారి వద్ద నుండి 1890 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు




నమోదు చేశామని ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు, ఎస్ ఐ తో పాటు పోలీస్ సిబ్బంది ఏ ఎస్ ఐ రాజశేఖర్ రెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

## ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ ఆందోళన




నూజివీడు, నవంబర్ 21, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ సమీపంలో ఉన్న ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు అనుబంధ అంగన్వాడి వర్కర్స్ మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నాయకురాలు రాజకుమారి, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ ఆర్ హనుమాన్లు, జి రాజు లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర సందర్భంగా జగన్ ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనంగా 26 వేల రూపాయలు అందించాలని కోరారు. ఇటీవల ప్రవేశపెట్టిన వివిధ రకాలైన యాప్ ల కారణంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సకాలంలో రేషన్ సరుకులు అన్నీ ఒకేసారి విడుదల కాకపోవడం అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. అంగన్వాడి వర్కర్స్ కు భీమా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలన్నారు. హెల్త్ అలవెన్సులు అందించాలని కోరారు. న్యాయమైన సమస్యలు పరిష్కారం కాకుంటే వచ్చేనెల 8వ తేదీ నుండి నిరవదిక నిరసన దీక్షలు చేపట్టటం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కళామిత్ర మండలి 17వ వార్షికోత్సవ వేడుకల కరపత్రాలను ఆవిష్కరించిన ఎంపి మాగుంట



ఒంగోలు, ప్రజాపాలన ప్రతినిధి: మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు తనచేతుల మీదగా ఈ నెల 26 వ తేదీ ఆదివారం ఉదయం యన్. టి.ఆర్. కళాక్షేత్రం లో జరిగే కళామిత్రమండలి 17వ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన కరపత్రాలను వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం తెలుగుభాష కోసం కృషి చేస్తూ ,అలా చేస్తున్న ఎంతోమందిని ఇతర రాష్ట్రాల నుంచి, అన్ని జిల్లాల నుంచి ఆహ్వానించి వారికి పురస్కారాలను అందివ్వడం చాలా సంతోషంగా ఉందని ,ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న కళామిత్ర మండలి(తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షుడు డా.నూనె అంకమ్మరావును అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు ఎప్పుడూ తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఇంకా ఈకార్యక్రమంలో నరసం గౌరవాధ్యక్షురాలు, కళామిత్రమండలి అవార్డ్స్ కమిటీ చైర్మన్ శ్రీమతి తేళ్ల అరుణ, కళామిత్రమండలి ప్రధాన కార్యదర్శి శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయి, శ్రీ కృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు, డా.మున్నంగి రాజకుమారి,నూకతోటి శరత్ బాబు, శాంతి లత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగే సభలో సినీ గేయ రచయిత భువనచంద్రకు నూనె వెంకాయమ్మ -వెంకటరత్నం స్మారక జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేయడంతోపాటు ఇంకా జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలలో మొత్తం 27 మందికి కళామిత్ర ప్రతిభా పురస్కారాలను ప్రముఖుల చేతుల మీదుగా అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కనుక ఈ సభలో కవులు,రచయితలు, కళాకారులు సాహిత్యాభిమానులు విరివిగా పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 22, నవంబరు 2023

## 4 ట్రిలియన్ డాలర్ల సౌభాగ్య భారతం

ప్రపంచ కప్ క్రికెట్‌లో భారతదేశం 9 మ్యాచ్‌లు వరుసగా గెలిచి, ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించేందుకు తలపడుతున్నప్పుడు ఆదివారం నాడు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సహా కోట్లాది భారతీయులు మన టీమ్‌కు అండగా నిలిచారు. చివరి మ్యాచ్‌లో భారత టీమ్ పరాజయం చెందడం బాధాకరమేకాని అదే సమయంలో భారతదేశం గర్వించదగ్గ శుభ పరిణామం సంభవించింది. ఆదివారం నాటికి భారతీయ ఆర్థిక వ్యవస్థ తన జీడీపీ రీత్యా 4 ట్రిలియన్ డాలర్ల లక్ష్యాన్ని అధిగమించిందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ప్రకటించింది. 2025 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలనే లక్ష్యాన్ని భారత్ నిర్దేశించుకున్నదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొద్ది సంవత్సరాల క్రితం ప్రకటించినప్పుడు చాలా మంది ప్రతిపక్ష నేతలు ఎద్దేవా చేశారు. ఇది అలవికాని లక్ష్యమని విమర్శించారు. కాని మోదీ ప్రభుత్వ సుపరిపాలన, వ్యూహాత్మక విధానాల మూలంగానే భారతదేశ ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ స్వయంగా వెల్లడించింది. ఇక అనుకున్న విధంగా భారతదేశం మోదీ నాయకత్వంలో 2025 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ముందంజ వేయడం ఖాయమని తేలిపోయింది. భారతదేశం ప్రపంచంలో అతి వేగంగా పెరుగుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందిందని ఐఎంఎఫ్ సహా అనేక అంతర్జాతీయ సంస్థలు అభివర్ణించాయి. దూరదృష్టిగల నాయకత్వం అంటే ఏమిటో మోదీ సర్కార్ ద్వారా ప్రపంచానికి తెలిసిందని ఆర్థికవేత్తలు, పారిశ్రామికవేత్తలు శ్లాఘిస్తున్నారు. గ్లోబల్ జీడీపీ రీత్యా భారతదేశం 4.4 ట్రిలియన్ డాలర్ల జపాన్ ఆర్థిక వ్యవస్థను, 4.3 ట్రిలియన్ డాలర్ల జర్మనీ ఆర్థిక వ్యవస్థనూ అధిగమించి మరో రెండేళ్లలో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ఖాయమని ఐఎంఎఫ్ ప్రకటించింది. దేశంలో పుంజుకున్న ఆర్థిక కార్యకలాపాలను బట్టిచూస్తే త్వరలో మనం అత్యంత ఆశ్చర్యకరమైన ఫలితాలను సాధించబోతున్నట్టు స్పష్టమవుతోందని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. మరో ఏడేళ్లలో భారతదేశం 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని భారత ప్రధాన ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధిలో స్టార్టప్ సంస్థలు కీలకపాత్ర పోషిస్తాయని ఆయన అంచనా వేశారు. మన అభివృద్ధి పథంలో ఈ-కామర్స్ ఎగుమతులు కూడా ప్రధాన పాత్ర పోషిస్తాయని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) ఛీఫ్ సంతోష్ కుమార్ సారంగి ప్రకటించారు. ప్రస్తుతం ఏటా 800 బిలియన్ డాలర్లు ఉన్న ఈ-కామర్స్ ఎగుమతులు 2030 నాటికి 2 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటాయని ఆయన అంచనా వేశారు. భారతదేశంలో చెప్పుకోదగ్గ విధంగా అభివృద్ధి జరగడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరగడమే కాక, పేదరికం గణనీయంగా తగ్గిపోయిందని ఆర్థికవేత్త వివేక్ రాథీ వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 60 ఏళ్లకు 1990లో భారతదేశం కేవలం ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏర్పడింది. ఆ తర్వాత 14 ఏళ్లకు 2014లో భారతదేశ జీడీపీ 2 ట్రిలియన్ లక్ష్యానికి చేరుకుంది. మోదీ అధికారంలోకి రాగానే ఆర్థిక వ్యవస్థపై పూర్తి దృష్టిని కేంద్రీకరించి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందేందుకు రోడ్ మ్యాప్‌ను రూపొందించారు. 2019లో కొవిడ్ వల్ల ఆర్థిక వ్యవస్థ కొంత మందగించింది. ఆ తర్వాత ఉక్రెయిన్- రష్యా యుద్ధం, తాజాగా ఇజ్రాయిల్ -పాలస్తీనా ఘర్షణలు కూడా భారతదేశానికి ఎన్నో సవాళ్లు మిగిల్చాయి. అయినప్పటికీ మోదీ ఆర్థిక విధానాల వల్ల అన్ని ఒడిదుడుకులనూ తట్టుకుని మన ఆర్థిక వ్యవస్థ అనూహ్యంగా పుంజుకుంటోంది. 2023లో మన దేశం 7.2శాతం అభివృద్ధి రేటును సాధించి, బ్రిటన్‌ను అధిగమించి ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థికవ్యవస్థగా గుర్తింపు పొందనున్నది. వ్యూహాత్మక ఉదారీకరణ విధానాలు, దివాళా ఖాయిలా కోడ్, పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ పన్ను, కార్పొరేట్ పన్ను తగ్గింపు తో పాటు పన్ను వ్యవస్థలో సంస్కరణలు, ఉత్పత్తితో సంబంధిత ప్రోత్సాహకాలు, ఉత్పాదక రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విధానాలను సరళీకరించడం, మేక్ ఇన్ ఇండియాను ఆచరణలోకి తేవడం, వృధా వ్యయాన్ని తగ్గించడం, కాలం చెల్లిన చట్టాలను తీసేయడం, రాష్ట్రాల మధ్య పోటీ సమాఖ్య విధానాన్ని కల్పించడం, అధిక అప్పులు చేయకుండా ఆర్థిక క్రమశిక్షణ చర్యలు, వివిధ సేవలు, ఉత్పాదక రంగాల్లో కనీవిని ఎరుగని స్థాయిలో డిజిటలీకరణ మొదలైనవి ఆర్థిక వ్యవస్థలో ఒక ఊపును కల్పించగలిగాయి. మరో వైపు పెద్దఎత్తున పెట్టుబడి వ్యయం పెంచడమే కాకుండా ప్రైవేట్ కార్పొరేట్ పెట్టుబడిని కూడా మౌలిక సదుపాయాల కల్పనకు ఉపయోగించడం జరిగాయి. ప్రపంచంలోని పలు దేశాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించి వ్యక్తిగత స్థాయిలో సంబంధాలను పునరుద్ధరించి, వాటిని ఆర్థిక సంబంధాలుగా మార్చడంలో సాధించిన విజయం చెప్పుకోదగ్గది. జపాన్, ఆస్ట్రేలియా, అమెరికా దేశాలతో వ్యూహాత్మక సంబంధాలు ఏర్పర్చుకునేందుకు క్వాడ్‌లో చేరడం, ఇజ్రాయిల్, అరబ్ ఎమిరేట్స్, కెనడా, యూరోపియన్ యూనియన్, ఆఫ్రికన్ దేశాలతో అనేక కీలక వర్తక, టెక్నాలజీ ఒప్పందాలను కుదుర్చుకోవడం, జీ-20, షాంఘై కార్పొరేషన్ వంటి అంతర్జాతీయ సమావేశాలను నిర్వహించడం మూలంగా గ్లోబల్ సౌత్‌కు బలమైన స్వరాన్ని మోదీ అందించగలిగారు. మోదీ హయాంలో అంతర్జాతీయ పెట్టుబడిదారులకు భారతదేశం ఒక ఆకర్షణగా మారింది. యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్ మెంట్ (యుఎన్‌సిటిఏడి) ప్రపంచ పెట్టుబడుల నివేదిక ప్రకారం ప్రత్యక్ష విదేశీ పెట్టుబడిని అత్యధికంగా ఆకర్షించిన దేశాల్లో భారతదేశం మూడవ స్థానంలో ఉన్నది. మోదీ పాలనలో భారతీయుల పేదరికం చెప్పుకోదగ్గ విధంగా తగ్గిపోయిందని, 13.5 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడగలిగారని నీతీ ఆయోగ్ నివేదిక పేర్కొంది. ఎటువంటి సమస్యా లేకుండా దేశంలోని 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాల సరఫరాతో ఆహార భద్రత కల్పించగలగడం అసాధారణమైన సంక్షేమ చర్య కాదూ? ప్రజా సంక్షేమ పథకాల అమలులో మధ్య దళారీలను నిర్మూలించి నేరుగా ప్రజల ఖాతాల్లోకి నగదు సరఫరా చేయగలగడం ఒక అద్భుత విజయం. మోదీ హయాంలో కనీస మౌలిక వసతులపై దృష్టిసారించడంవల్లే గ్రామీణ జీవన ప్రమాణాలు పెరిగాయని, విద్యుచ్ఛక్తి అందుబాటు, మెరుగైన త్రాగునీటి వసతులు, ఆరోగ్య బీమా మూలంగా గ్రామాల్లో ప్రజల జీవన నాణ్యత పెరిగిందని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే తెలిపింది. ప్రభుత్వ విధానాల మూలంగా పళ్లు, కూరగాయలు, పాడి, పశు సంపద ఉత్పత్తులు, మత్స్యపరిశ్రమ తదితర రంగాల్లో అసాధారణ అభివృద్ధి జరిగింది. ఈ విజయాలను ప్రపంచమంతా గుర్తిస్తుంటే మన ప్రతిపక్షాలు, కొందరు మేధావులు మాత్రం మోదీని విమర్శించడం తప్ప తమకు మరేమీ పనిలేనట్లు వ్యవహరించడమేమిటి?

# ఒక 'దేశద్రోహ' భారతీయురాలి క్రికెట్ కామెంటరీ

భారత్ ఇన్నింగ్స్ పూర్తవగానే లోడ్ షెడ్డింగ్ అయింది. ఇక కరెంటు లేదు. మ్యాచ్ స్కోరు తెలియక రాత్రంతా ఉస్సూరుమని గడిపాను. తెల్లారగానే, మా వాడలోని ఆఖరు ఇంటికి లగెత్తాను. ఆ ఇంటాయన రేడియో వినేవాడు. భారత్ గెలిచిందనీ, అజహర్ పరుగులు సాధించాడనీ విన్నాక కన్నీళ్లు వచ్చాయి. కానీ ఆనాటి ఆ బస్సు ప్రయాణం నా లోకాన్నే మార్చేసింది. అనేక వైవిధ్యాలున్న ఈ భారతదేశంలో క్రికెట్ దేవుడు అధిక సంఖ్యాకుల దేవుడే అనీ, నాలాంటి భక్తురాలు తన భక్తిని మళ్ళీ మళ్ళీ నిరూపించుకుంటూ అలిసిపోవలసిందేననీ క్రికెట్ పిచ్చి ఉన్న నాకు మెల్లమెల్లగా అర్థమైంది. అది 1999 సంవత్సరం జూన్ నెల. బలవంతంగా సైకిలేసుకుని జోర్ పాక్రీ చేరుకుని, ఆ రోజుకి మొదటిదీ, ఆఖరుదీ ఐన ఆ బస్సెక్కాను. ఆ రోజు బడికి వెళ్లాలనిపించలేదు. కానీ ఇంటి వాళ్ళ ఒత్తిడి వల్ల బయల్దేరాను. ఆ రోజు ప్రపంచ కప్ మ్యాచ్. అదీనూ భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్. తొమ్మిది ఐదుకి బస్సు కదిలింది. బస్సు కదలగానే రోజువారీ సంభాషణ మొదలైంది. ఆ రోజుల్లో ఎవరి దగ్గరా మొబైళ్ళు గానీ, హెడ్‌ఫోన్‌లు గానీ ఉండేవి కావు. అందుకే రోజువారీ బస్సు ప్రయాణం ప్రయాణీకుల రకరకాల సంభాషణలతో బిజీగా సాగేది. ఒకే ఒక్క బస్సు కనుక రద్దీగా ఉండేది. రోజూ ఎవరి ఒడిలోనో కూర్చొని ప్రయాణించాల్సిందే. కానీ ఆ రోజు మాత్రం సీటులో కూర్చునే భాగ్యం దొరికింది. ఒకటోది వరల్డ్ కప్, ఆపై హై ఓల్టేజీ మ్యాచ్ కావడంతో క్రికెట్‌తోనే ఆ రోజు చర్చ మొదలైంది. ఎవరు గెలుస్తారు, ఎవరు ఓడుతారు అనే చర్చ జరుగుతోంది. "ఈ రోజు పాకిస్తాన్‌తో ఆట! అజహర్ (అప్పటి భారత క్రికెట్ జట్టు కెప్టెన్) కావాలనే ఓడిపోతాడు" కామెంట్ చేసింది ఓ పెద్దమ్మ. నా వైపు తిరిగి, "ఏం చిట్టెమ్మా, నువ్వు ఈ రోజు పాకిస్తాన్ సపోర్టరువి కదా?" అంది. అది విన్నాక అలా కాసేపు ఆమెను తదేకంగా చూస్తుండిపోయాను. షేన్ వార్న్ బౌలింగ్ చేసేటప్పుడు వికెట్ పడకుండా వుండాలని మూఢనమ్మకంతో, తలుపు దగ్గర ఓ రకపు భంగిమలో నిలబడి ఉండేదాన్ని. బిగ్ బబుల్ కొనుక్కుంటూ భారత క్రికెట్ జట్టు ఆటగాళ్ల ఫొటోలను సేకరించిన ఓ స్నేహితురాలి నుండి ఫోటో ఒకటి సంపాదించడానికి తెగ ఆశ పడ్డదాన్ని. ఇంట్లో టీవీ లేకపోవడంతో పక్కింటి వాళ్ళ చెక్క గోడ కన్నం లోంచి భారత జట్టు గెలుపును తిలకించడం కోసం గంటల పాటు దోమల కాట్లు భరించినదాన్ని. భారత్ ఓడిపోవడంతో వెక్కి వెక్కి ఏడుస్తూ నిద్రపోయినదాన్ని. ఆ పెద్దావిడ గారి ఈ ఒక్క వ్యాఖ్య నన్ను ధబేల్ మని వాస్తవ ప్రపంచంలోకి తోసేసింది. మిగిలిన దారంతా నేను ఎలాగోలా కన్నీళ్లను ఆపుకుని బడికి చేరుకున్నాను. నాకు రాజకీయాలన్నా, మతమన్నా అంతగా తెలిసే వయసు కాదు. కానీ అజహర్, నేనూ ఒకటేనని ఆనాడు అర్థమైంది. అజహర్ పాకిస్తాన్‌ను గెలిపిస్తాడు, నేనేమో పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తాను! అదన్నమాట! అంతేతప్ప, భారత్ సపోర్టర్‌గా ఉండే హక్కు నాకు లేదా? రోజూ మ్యాచ్‌కి ముందు ఖుదాను వేడుకునేదాన్ని. దాతాబాబా దర్గాకు పోయి మొక్కుకునేదాన్ని. ఆ రోజు స్కూల్ నుంచి తిరిగి వస్తూ, బస్సులో, ఆ పై వ్యానులో,




ఆ తర్వాత సైకిల్‌పై పడమర దిక్కుగా వెళ్తూ మళ్లీ మళ్లీ మనసులో మొక్కుకుంటూనే ఉన్నా. ఎప్పటిలా కాకుండా కొంచెం ఎక్కువ సార్లే మొక్కుకున్నా. ఒకటి, లోడ్‌షెడ్డింగ్ కాకూడదు. మా పేటలో ఒకసారి లోడ్ షెడ్డింగ్ అయితే మళ్లీ రెండు రోజులకి గానీ కరెంటు రాదు. రెండు, టీవీ ఉన్న ఇంటి వారు నన్ను టీవీ చూడనివ్వాలి. మూడు, ఇండియా గెలవాలి. కానీ జూన్ నెలలోని ఆ రోజున అదనంగా మరికొన్ని మొక్కులు మొక్కుకున్నా. భారత్ గెలవాలి, దాంతో పాటుగా అజహర్ తప్పనిసరిగా పరుగులు సాధించాలి. ఇక భారత్ గెలిస్తే దర్గాలో కొవ్వొత్తి వెలిగించి, కొంత డబ్బు ముడుపు కూడా చెల్లిస్తానని ప్రత్యేకంగా మొక్కుకున్నాను. పొద్దుటి పెద్దమ్మ మాటలు గుర్తుకొచ్చి సైకిల్ హ్యాండిల్‌ని చేతులతో గట్టిగా పట్టుకుని నిస్సత్తువగా ఉన్న కాళ్ళతో తొక్కుతూ వచ్చాను. పదే పదే అల్లా నామాన్ని నూట ఒక్క సార్లు తలచుకున్నాను. లెక్క తప్పిందని మళ్ళీ తలచుకున్నాను. ఈ రోజు మ్యాచ్‌లో నేనూ, అజహర్ ఒకవైపైతే ఆ పెద్దమ్మ మాటలు మరో వైపు. భారత్ నా జట్టు అని నిరూపించాలి నేడు. నేను వేరే జట్టుకు చెందినదాన్ని కాదని చాటి చెప్పాలి. ఇది నా విధేయతకు సంబంధించిన సమస్య. నా జీవన్మరణ సమస్య. అయితే అప్పట్లో దేశద్రోహి అనే పదం ఎవరి బుర్రల్లోకీ ఎక్కలేదు. "దేశ ద్రోహి" అన్న పదం అప్పటికింకా అంత చౌకబారుది కాలేదు. ఆ రోజు మ్యాచ్‌లో ఇండియా తొలుత బ్యాటింగ్ చేసింది. అజహర్ రెండో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడయ్యాడు. పాకిస్తాన్ ఓడిపోయింది. దేవుడు ఆ రోజు నా రెండు విన్నపాలు విన్నాడు. మరో రెంటిని లెక్కచేయలేదు. భారత్ ఇన్నింగ్స్ పూర్తవగానే లోడ్ షెడ్డింగ్ అయింది. ఇక కరెంటు లేదు. మ్యాచ్ స్కోరు తెలియక రాత్రంతా ఉస్సూరుమని గడిపాను. తెల్లారగానే, మా వాడలోని ఆఖరు ఇంటికి లగెత్తాను. ఆ ఇంటాయన రేడియో వినేవాడు. భారత్ గెలిచిందనీ, అజహర్ పరుగులు సాధించాడనీ విన్నాక కన్నీళ్లు వచ్చాయి. కానీ ఆనాటి ఆ బస్సు ప్రయాణం నా లోకాన్నే మార్చేసింది. అనేక వైవిధ్యాలున్న ఈ భారతదేశంలో క్రికెట్ దేవుడు అధిక సంఖ్యాకుల దేవుడే అనీ, నాలాంటి భక్తురాలు తన భక్తిని మళ్ళీ మళ్ళీ నిరూపించుకుంటూ అలిసిపోవలసిందేననీ క్రికెట్ పిచ్చి ఉన్న నాకు మెల్లమెల్లగా అర్థమైంది. ఆ తర్వాత 9/11 సంఘటన! కేవలం పొడుగాటి గడ్డం ఉన్న కారణంగా ఒక ఉపాధ్యాయుడిని చాలా ప్రతిభావంతులైన విద్యార్థులు సైతం ఒసామా బిన్ లాడెన్ అని ఆటపట్టించడం, ముస్లింలు మాత్రమే ఉగ్రవాదులని వినీ వినీ నేనో తెలివైన నిర్ణయం తీసుకున్నాను. ఏ టీమును సపోర్టు చేస్తే దేశద్రోహి అన్న అపకీర్తి రాదో, ప్రతి రోజూ భక్తిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉండదో అటువంటి టీమును ఎంచుకున్నాను. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు అభిమానిగా మారిపోయాను. అవును, 2003 ప్రపంచ కప్‌లో జోహన్నెస్ బర్గ్‌లో పాంటింగ్ సెంచరీ దంచేసినప్పుడు, డామియన్ మార్టిన్ అంకితభావంతో కూడిన నావికుడిలా, సాగర సీగల్ పక్షిలా శాంతంగా విక్టరీ ట్రోఫీని ముద్దాడినప్పుడూ నేను ఆస్ట్రేలియన్ సపోర్టరుని. 2011 ప్రపంచకప్‌లో నేను శ్రీలంకకు మద్దతురాలిగా మారాను. ఇండియా గెలుస్తుందని తెలిసి టీవీ ఆఫ్ చేసి నిద్రపోయాను. ఆ తర్వాత ఐపీఎల్ వచ్చింది. ప్రతి ఒక్కరి చేతిలోనూ పెద్ద పెద్ద మొబైల్ ఫోనులు. బంతి బంతికీ జూదం. ఇప్పుడు బెక్కాంకీ, క్రికెట్టు దేవుడికీ మధ్యలో ఆనాటి ఆ బస్సులోని ఆంటీలు అవలీలగా అడ్జస్టు అయిపోగలరు. ఆట మొదలవ్వగానే మార్కెట్‌లోని చీకటి సందుల్లో డబ్బు చేతులు మారిపోయేది. ఇప్పుడు ఆటకు దేవుడు 'పెట్టుబడి' అని తెలిసిపోయింది. పాఠకులారా ఏమనుకుంటున్నారు? నేను దేశద్రోహినా? ఇప్పుడు నాలాంటి వాళ్లకోసం టక్కున వాడే పదం రెడీగా ఉందని తెలుసు. అందుకే ఇండియా న్యూజిలాండ్ మ్యాచ్ చూస్తున్నప్పుడు, పాత అలవాటు ప్రకారం షమీ చేతి నుంచి క్యాచ్ డ్రాప్ కాగానే నా ఛాతీ వణికింది. క్యాచ్ డ్రాప్ అయ్యా అవ్వంగానే, 'ఇన్ని క్యాచ్‌లు వదిలితే మీరు ఎలా గెలుస్తారు?' అని మా టీచర్ల ఫేస్‌బుక్ గ్రూప్‌లో ఒక 'సేఫ్ సైడ్' పోస్ట్ వచ్చేసింది. మ్యాచ్ ఓడిపోయుంటే బాహాటంగానే-దేశద్రోహి అనీ, పక్క దేశానికి పొమ్మనీ పిలుపునిచ్చేసేవారు. ఇప్పుడు షమీ గౌరవగాథను చూసి ఆనందిస్తున్న ప్రజలు రేపు ఆయన్ను గెస్టపో దళాల నుండి రక్షిస్తారా? అయితే, ఇక్కడ గెస్టపోకు బదులు వేరే కొత్త పదం రావచ్చు. ఉదాహరణకు, అలీగఢ్‌ను హరిగఢ్‌గా మార్చినట్టు. షమీ కోసం మరో వేరియన్ ఫ్రై (యూదులు కొందరిని కాపాడిన అమెరికన్ జర్నలిస్టు-అనువాదకుడు) వస్తుందా? నమ్మకం లేదు. భారతదేశంలో ఫాసిజం పెరుగుదల సంకేతాలు చాలా స్పష్టంగా ఉన్నాయని చోమ్‌స్కీ నుండి అభిజిత్ వినాయక్ బెనర్జీ వరకు అందరూ అంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లో కేవలం పాలస్తీనాకు మద్దతుగా వాట్సాప్ స్టేటస్ పోస్ట్ చేసినందుకు ఇద్దరు ముస్లిం స్కాలర్ల కోసం పోలీసులు వెతుకుతున్నా. కానీ అదే ఉత్తరప్రదేశ్‌లో బజరంగ్ దళం ఎలాంటి ప్రభుత్వ అవరోధం లేకుండా ఇజ్రాయిల్‌కు మద్దతుగా నిర్భయంగా కవాతు చేసింది. పాలస్తీనాకు మద్దతుగా పోస్ట్ చేసినందుకు యోగి రాష్ట్రమే కాదు, కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో కూడా ఆలం నవాజ్ అనే ప్రభుత్వ ఉద్యోగి అరెస్టయ్యారు. గాజాలో ఇజ్రాయిల్ మారణహోమం గురించి ఏదైనా పోస్ట్ చేస్తే ట్రోలింగ్ ప్రారంభమవుతుంది. తాజా వార్తల ప్రకారం, కాశ్మీర్‌లోని జామా మసీదులో శుక్రవారం ప్రార్థనలకు అనుమతి ఇవ్వడం లేదు. పాలస్తీనాకు మద్దతుగా మసీదుల్లో ప్రార్థనలు చేయకుండా ఢిల్లీలోని మసీదు ఇమామ్‌లపై నిషేధం విధిస్తున్నట్లు మక్తూబ్ మీడియా పేర్కొంది !కాబట్టి ఇక నమ్మకం లేదు. షమీ ప్రతి రోజూ నిరూపించుకోవాలి. ప్రపంచ కప్ ఫైనల్లోనూ దేశభక్తి నిరూపించుకోవాలి. బహుశా టోర్నమెంటులో బంగారు కప్ గెలిచాక కూడా నిరూపించుకుంటూ ఉండాల్సిందే. పేరు భారం అనేది చాలా గొప్ప భారం. ఒక నిర్దిష్ట మతానికి చెందిన వ్యక్తులు ఈ భారానికి బాధితులు. వారు ఎంత ప్రయత్నించినా, మెజారిటీ ప్రధాన స్రవంతి వెలుపలే వారి స్థానం. మోడీ హయాంలో ఇప్పుడు ఒక సంచలన పదం ఉంది 'దేశద్రోహి' అన్నది! కానీ విని వినీ ఒకనాటికి అలవాటైపోతుంది తమ్ముళ్ళూ. మీకు ఇష్టమొచ్చినన్ని సార్లు అనుకోండి!

# మనసులు గెలిచారు..!

నలభైఐదు రోజులపాటు అభిమానుల్ని ఉర్రూతలూగించిన క్రికెట్ పండుగ పరిసమాప్తమైంది. అంకితభావం, పట్టుదల, నైపుణ్యం కలగలిసిన ఆస్ట్రేలియా జట్టు వన్డే ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. వివిధ ఖండాలకు చెందిన పది జట్లు హోరాహోరీగా తలపడిన ఈ టోర్నమెంటు.. పలు ఉత్కంఠ భరిత పోటీల సమాహారం. స్వదేశంలో నిర్వహించిన ఈ వరల్డ్‌కప్‌లో వరుసగా పది మ్యాచ్‌ల్లో గెలుపొందిన రోహిత్ శర్మ సారథ్యంలోని భారతజట్టు ఫైనల్లో మాత్రం ప్రత్యర్థికి తలొగ్గి రన్నరప్‌గా సరిపెట్టుకుంది. కప్పు కైవసం చేసుకున్నది కంగారూలే అయినా, తమ జైత్రయాత్రతో మన క్రీడాకారులు అభిమానుల హృదయాల్ని గెలుచుకున్న తీరు అసామాన్యం. అంతిమ పోరులో పరాజయానికి కారణమేదైనా మన టీమ్ ఆటతీరు చక్కనిది. తాము ఆడుతోంది ఫైనల్స్ అనే భావన, ఆపై నీలి సముద్రంలా ఉప్పొంగుతున్న లక్షకుపైగా క్రీడాభిమానుల నినాదాలు, కేరింతల నడుమ రోహిత్ సైన్యం కాసింత ఒత్తిడికి గురైనట్టు కనిపించింది. ఇదంతా ఒక ఎత్తయితే ఆస్ట్రేలియన్ల ప్రొఫెషనలిజం మెచ్చుకోదగినది. ట్రావిస్ హెడ్, లబుషేన్ అంకితభావం, కమిన్స్ సారథ్యం వారిని విజయంవైపు నడిపించాయి. ఈ టోర్నీలోని అన్ని విభాగాల్లోనూ భారత క్రికెటర్ల ఆటతీరు అభినందనీయమైనది. బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లీ ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధికంగా 765 పరుగులు చేసి రికార్డులకు ఎక్కాడు. ఈ అంచెపోటీల్లో అధికంగా 24 వికెట్లతో మహ్మద్ షమీ చెలరేగిపోయాడు. అటు సారథిగా, ఇటు ఆటగాడిగా రోహిత్ శర్మ, ఆల్‌రౌండ్ నైపుణ్యం ప్రదర్శించిన జడేజా... ఇలా ప్రతి ఒక్కరూ తుది అంకం వరకూ సాగిన ప్రస్థానంలో భాగస్వాములయ్యారు. భారత్ ఈసారి కప్పు గెలవడం లాంఛనమేనని ఎంతోమంది విజయాన్ని ఖరారు చేసుకున్నారు. 1983లో కపిల్‌దేవ్, 2011లో ధోనీ సారథ్యంలో టీమిండియా వరల్డ్‌కప్‌లు గెల్చుకుంది. ఈసారి మూడో కప్పు చేతికి అందినట్టే అంది దూరమైపోయింది. ఇక రోహిత్ సేన వరుస విజయాలపై ఎన్నో విమర్శలు వెల్లువెత్తాయి. ఇది ఐసీసీ ఈవెంట్‌లా లేదని, భారత క్రికెట్ బోర్డే రాజ్యమేలుతున్నట్టు అనిపిస్తోందని విమర్శించారు. అంతేనా... ఇండియా జట్టుకు మాత్రం వేరే బంతులు ఇస్తున్నారని, అందుకే అన్ని మ్యాచ్‌ల్లోనూ అదే గెలుస్తున్నదని తిట్టిపోశారు. టాస్ విషయంలోనూ భారత్‌కు అనుకూలంగా ఏదో జరుగుతోందని పాకిస్థాన్‌కు చెందిన మాజీలు ఆడిపోసుకున్నారు. ఇప్పుడిక ట్రోఫీని ఆస్ట్రేలియా ఎత్తుకుపోవడంతో భారత్‌కు వ్యతిరేకంగా గళమెత్తిన గొంతుకలన్నీ మూగపోయాయి. ఈ వరల్డ్‌కప్‌లోని ఇతర జట్ల విషయానికొస్తే, డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, బంగ్లాదేశ్, శ్రీలంకతోపాటు మాజీ విజేత పాకిస్థాన్ ఆటతీరు నిరాశ కలిగించింది. అనూహ్యమైన ఆటతో అందరి ప్రశంసలు అందుకున్న అఫ్ఘానిస్థాన్, నెదర్లాండ్స్ తదితర చిన్నజట్లు దిగ్గజ జట్లకు సైతం చుక్కలు చూపించాయి. ఇక, సెమీఫైనల్‌కు చేరుకున్న దక్షిణాఫ్రికా జట్టును దురదృష్టం వెంటాడుతూనే ఉంది. క్రికెట్‌లో చోకర్స్‌గా ముద్రపడిన ఆ జట్టు ఇప్పటివరకూ ఐదుసార్లు వరల్డ్‌కప్ సెమీస్‌కు చేరుకుంటే... ఒక్కసారి కూడా ఫైనల్‌దాకా రాలేకపోయింది. ఇక, క్రితంసారి రన్నరప్ న్యూజిలాండ్ ఈసారి భారత విజయాల హోరుకు తలొగ్గింది. అయితే విరాట్ కోహ్లీ, షమీతోపాటు కివీస్ జట్టులో రచిన్ రవీంద్ర, శ్రీలంక నుంచి మధుశంక, ఆస్ట్రేలియా జట్టులో డబుల్ సెంచరీ చేసిన మ్యాక్స్‌వెల్, బౌలర్ ఆడమ్ జంపా అద్భుతంగా రాణించి టోర్నీకి వన్నెతెచ్చారు. క్రికెట్‌లోకి టీ20 పోటీలు రంగప్రవేశం చేసినప్పటినుంచి ఈ వన్డేల పట్ల నగటు అభిమానిలో ఆసక్తి సన్నగిల్లుతూ వస్తోంది. వన్డే పోటీల రాకతో టెస్టు క్రికెట్ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఐదురోజుల మ్యాచ్‌లు చూసేవారు ఆవేదనకు గురవుతున్న తరుణంలో మూలిగే నక్కపై తాటికాయ చందాన ఏకంగా 20 ఓవర్ల మ్యాచ్‌లు బరిలోకి వచ్చేశాయి. దీంతో టెస్టుల సంగతి సరేసరి, 50 ఓవర్ల వన్డేలు కూడా కనుమరుగయ్యే ప్రమాదం ముంచుకొస్తోంది.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# నరసరావుపేటలో హ్యాట్రిక్ కొట్టి చూపిస్తా

**నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి)+ నరసరావుపేటలో హ్యాట్రిక్ కొట్టి చూపిస్తాము అందులో ఎలాంటి సందేహం లేద ని నరసరావుపేట సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూనరసరావుపేట పట్టణంలోని %ూ%1 కన్వెన్షన్ లో నిన్న జరిగిన ఆత్మీయ సమావేశంలో డాక్టర్లు, పలువురు కార్మికులు, పాస్టర్స్, మైనారిటీ సోదరులు, న్యాయవాదులు, వ్యాపారస్తులు తమ సమస్యలని రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. లిముఖ్యమంత్రి పర్యటనకు వచ్చేంత జనాదరణ నిన్న నరసరావుపేటలో కనిపించింది..లి అన్ని వర్గాల్లో మంచి ఆదరణ ఉందన్న విషయం నిన్న జరిగిన కార్యక్రమాన్ని చూస్తే స్పష్టం అవుతుంది అని ప్రతి కుటుంబానికి మేలే చేసే అనేక కార్యక్రమాలు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టరు. లిసుమారు 25 వేల మంది నరసరావుపేటలో నిన్న జరిగిన సామాజిక సాధికార యాత్రలి కార్యక్రమానికి హాజరు కావడం చాలా గొప్ప విషయం చాలా సంతోషం అదేవిధంగా నరసరావుపేటలో మళ్ళీ హ్యాట్రిక్ కొట్టి చూపిస్తాము అందులో ఎలాంటి సందేహం లేదు. ఇదే విషయాన్ని నిన్న జరిగిన ఆత్మీయ సమావేశంలో రాజ్యసభ సభ్యులు విజయ్ సాయిరెడ్డి స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన నరసరావుపేటలో తిరిగి మళ్ళీ గెలిచేది గోపిరెడ్డి అని నిన్న జరిగిన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .

## ఫ్లెక్సీల తొలగింపుపై తెదేపా, జనసేన నేతల నిరసన



నరసాపురం, నవంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :మునిసిపల్ అధికారులు ఏవిధమైన ముందస్తు సమాచారం ఇవ్వకుండా జనసేన, తెలుగుదేశం పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను తొలగించడాన్ని నిరసిస్తూ తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ధర్నాకు దిగడంతో నరసాపురం పట్టణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మంగళవారం స్థానిక మెయిన్ రోడ్డులో తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను మునిసిపల్ సిబ్బంది తొలగించడానికి పూనుకోవడంతో విషయం తెలిసి అక్కడికి చేరుకున్న తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు ఫ్లెక్సీల తొలగింపుకు అభ్యంతరం వ్యక్తం చేస్తూ మునిసిపల్ సిబ్బందిని అడ్డుకొని ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు తెదేపా, జనసేన పార్టీల నాయకులు మాట్లాడుతూ పట్టణంలో వైసిపి బస్సుయాత్ర జరిగి 20 రోజులు దాటినా ఇప్పటివరకు వారి ఫ్లెక్సీలను తొలగించని మునిసిపల్ అధికారులు కేవలం రెండు రోజుల క్రితం కట్టిన తెదేపా, జనసేన పార్టీల ఫ్లెక్సీలను ఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే కమిషనర్ వచ్చి సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటరుకు చేరుకుని జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. సమాచారం అందుకున్న పట్టణ సిఐ శ్రీనివాస యాదవ్ అక్కడికి చేరుకొని ఇరు పార్టీల నాయకులు, మునిసిపల్ కమిషనర్ తో చర్చించి బుధవారం మంత్రి పర్యటన అనంతరం అఖిలపక్ష సమావేశం నిర్వహించి ఫ్లెక్సీల తొలగింపుపై నిర్ణయం తీసుకుంటామని అంతవరకు ఫ్లెక్సీల తొలగింపును ఆపివేస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. ఈ నిరసన కార్యక్రమంలో తెదేపా, జనసేన నేతలు జక్కం శ్రీమన్నారాయణ, కొవ్వాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, సంకు భాస్కర నాయుడు, బర్రె మురళి, కోటిపల్లి వెంకటేశ్వరరావు, భారత సురేష్, గంటా కృష్ణ, కొవ్వాడ కృష్ణవేణి, తోట అరుణ, పోలిశెట్టి నళిని తదితరులు పాల్గొన్నారు.

## వెంకటయ్యనగర్ సచివాలయ పరిధిలో 14కోట్లతో ప్రజలకు లబ్ధి..



కడప జిల్లా బద్వేల్ (ప్రజాపాలన ప్రతినిధి) :ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలతోనే. రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని బద్వేల్ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పేర్కొన్నారు... కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటయ్య నగర్ సచివాలయంలో మంగళవారం ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని మున్సిపల్ అధ్యక్షుడు సుందరం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ ఎమ్మెల్సీ డిసీ గోవిందరెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేకూర్చే లాగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు వైసిపి ప్రభుత్వం పాలనలో లబ్ధి పొందిన వారేనన్నారు... ఆయన ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ గడప వద్దకే సంక్షేమ పథకాలను తెచ్చిపెడుతున్నారని, ఈ పథకాలని వాలంటీర్లు వైసీపీ నాయకుల ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చేలా వారు బాధ్యత వహిస్తున్నారన్నారు.. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటయ్య నగర్ సచివాలయం పరిధిలోని 14కోట్ల నిధులతో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందారున్నారు.. 9 కోట్ల రూపాయలు డైరెక్టర్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ కింద లబ్ధి పొందితే, 5 కోట్ల రూపాయలు నాన్ డిపీడీ కింద నిధులను ఈ సచివాలయ పరిధిలో ప్రజలకు లబ్ధి చేకూరేల జరిగిందన్నారు...కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ఆయనపై బురద జల్లాలని చూస్తుందని, ప్రజలు ఇదంతా గమనిస్తున్నారన్నారు... తొలిత ఆ సచివాలయం పరిధిలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల జాబితాను విడుదల చేశారు... ఇప్పటివరకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరింది అన్న వివరాలన్నీ ఆ జాబితాలో క్షుణ్ణంగా ఉన్నాయి... అనంతరం వైయస్ఆర్ పార్టీ జెండాను స్థానిక నేతలతో కలిసి ఎగురవేశారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, ఏసియన్ న్యూస్ అధినేత రాగి మాను ప్రతాప్ కుమార్, జేఏసీ కన్వీనర్ యద్ధారెడ్డి, వార్డు కౌన్సిలర్ రాగి మాను రవితేజ, ముఖ్య నేతలు కార్యకర్తలు, సచివాలయ అధికారులు, వార్డు వాలంటీర్లు, గృహసారథులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## మత్స్యకార గ్రామాలలో నాయకర్ పర్యటన



నరసాపురం, నవంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయనగరం జిల్లాలోని మత్స్యకార గ్రామాలలో జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్, పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, జనసేన -తెదేపా రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మత్స్యకార గ్రామాలలోని మత్స్యకారులను కలిసి మత్స్యదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకర్ అడిగి తెలుసుకుని జనసేన పార్టీ తరపున వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మత్స్యకారులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి నాయకర్ వెంట జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, విజయ నగరం జిల్లా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# ఆల్ తెలుగు ప్రజా పార్టీ రాష్ట్రంలో 175 స్థానాల్లో పోటీ చేస్తుంది: ముండ్లపాటి పిచ్చయ్య



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: ఆల్ తెలుగు ప్రజా పార్టీ రాష్ట్రంలో 175 స్థానాల్లో పోటీ చేస్తుందని పూలే అంబేద్కర్ రాజ్యాంగ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య తెలిపారు మంగళవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ విజయవాడలో నిన్న జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో నేషనల్ అధ్యక్షులు కటికల శివ భాగ్య రావు స్థాపించిన పూలే అంబేడ్కర్ రాజ్యాధికార స్థానంలో కొత్తగా ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఏర్పాటు అయిందని ఈ పార్టీ ద్వారా బడుగు బలహీన వర్గాలకు మేలు జరిగే రీతిలో మేనిఫెస్టో తయారైందని ఈ మేనిఫెస్టో ద్వారా దేశంలో ఏ పార్టీ ప్రకటించని విధంగా మేనిఫెస్టో తయారు చేసిందని ప్రతి పేదవాడు కావడమే ఏమని విద్య వైద్య రంగాలలో పేదలకు ఉచితంగా అందే విధంగా మేనిఫెస్టో ఉందని రాబోవు ఎన్నికలలో అన్ని స్థానాల్లో పోటీ చేయడానికి ఉంటుందని తెలిపారు ముఖ్యంగా స్వాతంత్ర సిద్ధించి 76 సంవత్సరాల రెడ్లు కమ్మ కులస్తులే రాజ్యపాలన చేశారని ఈసారి ఆల్ తెలుగు ప్రజా పార్టీ ద్వారా బీసీని సీఎం చేయడమే జయము అని అందుకు ఈ పార్టీ కంకణం కట్టుకున్నదని ఒకసారి ఛాన్స్ బీసీలకు కూడా ఇవ్వాలని బీసీలను సీఎం చేస్తే రాష్ట్ర అభివృద్ధి మార్గంలో కనుక ఆంధ్రప్రదేశ్లోని బడుగు బలహీన వర్గాలంతా ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఆదరించాలని ఉన్నారు పేదవాడు పేదవాడిగా ఉన్నాడని ధనికులు మాత్రం అభివృద్ధి చెందుతున్నారని పేదవారు కూడా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ఈ పార్టీ పనిచేస్తుందని కడప జిల్లాలో ఏడు నియోజకవర్గ స్థానాల్లో ఆల్ తెలుగు ప్రజా పార్టీ పోటీ చేస్తుందని మేధావులు బహుజనవాదులు అందరూ ఏకం కావాలని బీసీ అభ్యర్థి సీఎం చేసుకొనుటకు ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధికి కృషి ఉంటుందని అన్నారు రాష్ట్రంలో తెలుగుదేశం వైసిపి ఆశించిన రీతిలో సీట్లు రావని హంగు ఏర్పడటం ఖాయమని ఈ పరిస్థితుల్లో మన పార్టీకి కొన్ని సీట్లు వచ్చినా మనం రాష్ట్రంలో చక్రం తిప్పే దానికి వీలుంటుందని అన్నారు ప్రతి పేదవాడికి గూడు గూడు నీడ కల్పించే ప్రధాన లక్ష్యమని అన్నారు అంబేద్కర్ కలలున్న రాజ్యం రావాలంటే బహుజనులంతా బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలని అప్పుడే బహుజనులంతా అభివృద్ధి చెందడానికి వీలుంటుందని అన్నారు విద్యారంగంలో వైద్యరంగంలో ప్రతి వారికి పేదవారికి ఉచితంగా విద్య వైద్యం అందించాలని ప్రతి పేదవాడికి లక్షాధికారి నీ చేయడమే ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఉద్దేశమని అన్నారు వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు రైతుకు ఉచిత విత్తనాలు ఉచిత ఈ పార్టీ దేయమని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతులు పండించిన పంటలు ప్రభుత్వం తీసుకొని రైతుకు మేలు చేసే రీతిలో పార్టీ పని చేస్తుందని అన్నారు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీర్చుటకు ప్రాజెక్టులను తయారు చేస్తుందని ప్రతి నిరుద్యోగునికి ఉపాధి కల్పించే రీతిలో ఉంటుందని అన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ ఈసారి బహుజన రాజ్యం కోసం బీసీ సీఎం చేయాలనే ధ్యేయంతో పార్టీ పనిచేస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరు ఆదరించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు త్వరలో రాష్ట్ర రాజధానిలో గొప్ప బహిరంగ సభలో పార్టీ విధివిధానాలను జెండా అజెండాలను రూపొందించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు ఈ పార్టీని ఆదరించాలని కోరారు.

## ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర కమిటీ సమావేశం




కడప జిల్లా గోపవరం,పి పి కుంట: (ప్రజాపాలన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర రెండవ ఆఫీస్ అయినా పి పి కుంట నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో ఏపీ సి ఆర్ పి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తిరుపాల్ గారు మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్ వ్యవస్థలో వినియోగదారుడు అన్ని రకాలుగా మోసపోతున్నాడు వ్యాపారస్తులు నిరంతరం మోసం చేస్తూ వాళ్ళ లాభాపేక్షనే ఆదాయంగా మార్చుకొని వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు వినియోగదారుడు మోసపోకుండా ఉండడానికి విద్యార్థి దశ నుంచే వ్యాపారం మార్కెట్ వ్యవస్థ పై అవగాహన కలిగి పెంచుకొని అతను కొన్న వస్తువుకు ఎంత వస్తున్నది వ్యాపారస్తుడు ఎంత మోసం చేస్తున్నాడు అని గ్రహించి తెలుసుకొని ముందుకు పోవాలని ఆయన తెలిపారు ఈనెల 25 నుంచి అన్ని జిల్లాలలో అన్ని ప్రాంతాల్లో స్కూళ్లు కాలేజీలు పొదుపు సంఘాలు ఆశా వర్కర్లు అధికారులను కలుపుకొని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వినియోగదారుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ సి ఆర్ పి ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉదయ్ కుమార్ బసిరెడ్డి రాయలసీమ జోన్ నాయకులు వేణు రవిబాబు ప్రభాకర్ కళ్యాన్ కడప జిల్లా నాయకులు ప్రేమ్ రాష్ట్ర నలుమూలల నుంచి ఫోరమ్ సభ్యులు పాల్గొన్నారు





**కావలెను**

స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315


















## రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీచర్ గురవయ్యకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పరామర్శ



పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి: కడప మరియు అన్నమయ్య జిలా SC కార్పొరేషన్ ED డాక్టర్ హనుమంతు వెంకట సుబ్బయ్య, ఇటివల %దీ%. మతం మండలం లో స్కూల్ అసిస్టెంట్ టీచర్ గా పనిచేసున్న శ్రీ గుడిమే గురవయ్య, రోడ్డు ప్రమాదం స్వల్పంగా గాయ పడ్డారని విషయము తెలుసుకుని ఆయన నివాసం కు చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు...

# బస్సు యాత్రలో కొత్త చరిత్రను సృష్టించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట నియోజకవర్గంలో పల్నాడు రోడ్డులోని జరుగిన సామాజిక సాధికార యాత్ర సభ జరిగింది. బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ విదంగా అక్కున చేర్చుకుని పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలకు రాజ్యాధికారం కట్టబెట్టారో తెలియజేయడం. అలాగే రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు సంక్షేమం అందించడంలో జగనన్న ప్రభుత్వం చేస్తున్న పనితనం చెప్పడం తోపాటు రాష్ట్రంలో సామాజిక సాధికారిత ఎలా సాదించామో తెలియజేయడమే ప్రధాన లక్ష్యంగా జరుగుతున్న మంత్రుల బస్సు యాత్ర నరసరావుపేటలో జరిగింది. ఈ బస్సు యాత్ర లలితా దేవి కాలనీ నుండి మొదలై మల్లమ్మ సెంటర్ మీదుగా గడియార స్తంభం పల్నాడు బస్టాండు సభ వద్దకు చేరుకున్నారు. ఈ యాత్రలో నియోజకవర్గంలో ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు గ్రామాలు, మున్సిపాలిటీ వార్డుల నుండి భారీగా తరలి వచ్చారు. వాహనాల్లో పెద్ద ఎత్తున తరలి రావడంతో దాదాపు వేల మందితో బైక్ ర్యాలీ భారీగా జరిగింది. ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి చాలా వినమ్రంగా ధన్యవాదాలు. ప్రతి గ్రామం నుండి తరలివచ్చిన ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతి కార్యకర్త బాధ్యతతో వైకాపా జెండా భుజాన వేసుకుని తరలి వచ్చారు. అలగే ప్రతి పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపిలకు, జెడ్పిటిసిలకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు, పార్టీ మహిళాలకు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, హాజరైనందుకు ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండా నరసరావుపేట నియోజకవర్గంలో వైకాపా మండల పార్టీ అధ్యక్షులు, వార్డు ఇన్చార్జిలు, ప్రత్యేకమైన ధన్యవాదాలు. మంత్రులకు, ఎంపీలు, రాజ్యసభ సభ్యులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, ఇతర పెద్దలకు పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అశేష ప్రజానికం హాజరయ్యారు మీ ప్రేమ భిమానాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతూ దారి పొడవునా లినా కోసం అడుగులో అడుగు వేస్తూ ఈ బస్సు యాత్ర సూపర్ సక్సెస్ చేసినందకు ప్రతి కార్యకర్తకు, నాయకులకు పేరు పేరున ధన్యవాదాలు.. ముఖ్యంగా ఈ సభకు అధ్యక్షత వహించిన స్వామి మాస్టర్ కి సమాచార మాధ్యమాల ద్వారా ప్రసారం చేసే ప్రతి ఒక్క పాత్రికేయ పెద్దలకు, మిత్రులకు, మీడియా మిత్రులకు పోలీసు వారికి, రవాణా శాఖ వారికి, వ్యాపార వర్గాల వారికి కూడా పేరు.. పేరున ధన్యవాదాలు. కలిసి కట్టుగా నరసరావుపేట ప్రగతి సాదిద్దాం అంటూ నినదించారు. వైసిపి జెండాలతో ప్రధాన రహదారులు నిండిపోయి జగనన్న నినాదంతో జన సంద్రంగా మారిపోయింది. వైసిపి వర్గాల్లో కొత్త ఉత్సాహం కనిపించింది. వాతావరణం కూడా చాలా సహకరించి తోడుగా నిలిచింది. ఆద్యంతం సూపర్ సక్సెస్ దిశ గా కొనసాగింది సామాజిక సాధికార యాత్ర బాధ్యతగా వచ్చిన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తరుపున కూడా నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గంల బస్సు యాత్ర సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు నా ఎస్సీ నా ఎస్టి నా బిసి నా మైనార్టీ అని చెప్పే ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా ఉంటే ఒక్క జగనేనని అన్నారు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని అన్నారు రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తుందని అన్నారు నరసరావుపేట నియోజకవర్గం లో మూడోసారి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే డాక్టర్ గోపిడి శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని ప్రజల కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి మంత్రి నాగేశ్వరరావు, మంత్రి మెరుగ నాగార్జున , నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, తదితర నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లటూరి సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో పుట్టా సుధాకర్ 59వ జన్మదిన వేడుకలులి




బ్రహ్మంగారిమఠం ప్రజా పాలన ప్రతినిధి:బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ 59వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాణసంచ కాలుస్తూ, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి, నారాయణ, పూజా శివయ్య, పట్టాభి, ఈశ్వర్ రెడ్డి, కల్లూరు దస్తులు,సిద్దు, మస్తాన్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 98 వ జన్మదినో త్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ నవంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలో సత్యసాయి బాబా 98వ జన్మదిన వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే మనితో జగన్మోహన్ రావు పాల్గొ న్నారు ఈ కార్యక్రమంలో భాగంగాశ్రీ సత్య సాయి సే వా సమితి ఆధ్వర్యంలో వితరణతో అందజేసిన 12 కుట్టుమిషన్లను పేద మహిళలకు98 మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారుఅనంతరం శ్రీ సత్య సా యి బాబా వారి పాదుకులకు ప్రత్యేక అభిషేక కార్య క్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూమానవీయ విలువలను పాటించి ఐక్యత, సఖ్యత, ఆధ్యాత్మికత, మంచి ఆలో చనలతో మనిషి సుఖశాంతులతో జీవించాలని బా బా చూపిన మార్గం స్ఫూర్తిదాయకమన్నారుఈ కార్య క్రమంలో ఉప్పులూరి వాసుదేవరావు స్థానిక ప్రజా ప్ర తినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, త దితరులు పాల్గొన్నారు

## వైకాపా నుండి 150 మంది తెదేపాలోకి చేరికలు

**ఆహ్వానించిన జ్యోతుల నెహ్రూ.**



గోకవరం ప్రజా పాలన నవంబర్ 21: మండల కేంద్రమైన గోకవరంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భారత్ ఆధ్వర్యంలో గ్రామం ఎరకల దెబ్బ కాలనీకి లో వందలాది కుటుంబాలు దళితులు, మైనార్టీలు బిసి లు వైకాపా పార్టీని వీడి తెదేపా పార్టీలోకి సుమారు 150 మంది చేరారు. జ్యోతుల నెహ్రూ నాయకత్వం బలపరుస్తామని తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పార్టీ కండువాలతో సాధన స్వాగతం పలికారు. రేపు రాబోయేది తెదేపా జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో వెజినరీ నాయకుడు చంద్రబాబు. పోరాటయోధులు పవన్ కళ్యాణ్ తో కలిసి సంక్షేమ ప్రభుత్వాన్ని అందించబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ.మాజీ జడ్పిటిసి పాలూరు బోసు బాబు. గ్రామ కమిటీ అధ్యక్షులు పోసిన ప్రసాద్. బదిరెడ్డి బాబీ. గుండా శివ ప్రసాద్. గుణిపే భీమరాజు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమం చూసి వైకాపా కి ఓటెయ్యండి: ఎమ్మెల్యే జ్యోతుల



గోకవరం ప్రజా పాలన నవంబర్ 21: రాష్ట్రంలో సీఎం జగన్ చేసిన అభివృద్ధిని చూసి వైకాపా కి ఓటు వేసి గెలిపించాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కొత్తపల్లి గ్రామంలో వైకాపా జెండాను ఆవిష్కరించారు. 25 లక్షల రూ లు వ్యయంతో నిర్మించిన బిసి కమ్యూనిటీ హాల్ ను,మరో 25 లక్షల రూ లు వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చట్టి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో జగన్ నాయకత్వంలోని వైకాపా ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రజలకు విద్యుత్ అందుబాటులో ఉండే విధంగా విద్యుత్ సబ్ స్టేషన్ మరియు ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండటం కోసం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కూడా నిర్మిస్తున్నామన్నారు. ప్రజలకు కావలసిన మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా పేద, బలహీన వర్గాలకు ప్రభుత్వం చేయూతని ఇస్తుందన్నారు. కావున ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను చూసి రానున్న ఎన్నికలలో వైకాపా కి ఓటు వేసి జగన్ ను సీఎం చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్,గ్రామ సర్పంచ్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ పాటి రాంబాబు, చింతల అనిల్ కుమార్, అధికారులు ఎండిఓ పద్మజ్యోతి తాసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



జుజ్జురు నవంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధిజుజ్జూరు గ్రామంలో రూ. 40 లక్షల అంచనా వ్యయంతో సిసి రో డ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు శంకుస్థాపన చేశారుఅనంతరం జుజ్జురులోని శ్రీ యజ్ఞ దత్తాత్రేయ క్షేత్రంలో కార్తీక శుద్ధ పాడ్యమి సంద ర్భంగా నిర్వహించిన ఆప్తవాజపేయ, బృహస్పతి సవ యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ పల్లెలు స్వ యం సమృద్ధిని సాధించేలా.. ప్రగతి పథంలో నిలిపే లా పాలన జరుగుతుందన్నారుఈ కార్యక్రమాల్లో స్థా నిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, త దితరులు పాల్గొన్నారు

## ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన

**పోస్టాఫీస్ పథకాలు సద్వినియోగం చేసుకోండి- జిల్లా కలెక్టర్**



మచిలీపట్నం నవంబర్ 21 ప్రజాపాలన:కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ (డిపార్ట్మెంట్ ఆఫ్ పోస్ట్స్) ద్వారా నిరుపేదల, ఆడపిల్లల సామాజిక భద్రతకై అమలు చేస్తున్న పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. అతి తక్కువ ప్రీమియంతో పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనంతో జిల్లాలోని వివిధ తపాలా కార్యాలయాలలో ఈ పథకాలు లభ్యమవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయినపుడు బాధితుల కుటుంబాలు రోడ్డున పడకుండా వారిని ఆదుకునేందుకు గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ (జి ఎ జి) పాలసీని తపాలా శాఖ ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ పథకం కింద ఏడాదికి ఒక్కో వ్యక్తి కేవలం 400 రూపాయల ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, ప్రమాదవశాత్తు మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా 10 లక్షల రూపాయల భీమా కవరేజ్ లభిస్తుందన్నారు. 18 నుండి 65 సంవత్సరాల మధ్య వయసు గలవారు ఈ పథకంలో చేరవచ్చునని కలెక్టర్ వివరించారు. సుకన్య సమృద్ధి యోజన పథకం క్రింద 0-10 సం లోపు ఆడపిల్లల పేరున వారి తల్లిదండ్రులు గాని చట్టపరమైన సంరక్షకులు గాని కేవలం రు. 100 రూపాయల నెలవారి డిపాజిట్ తో ఈ పథకంలో చేరవచ్చునని, ఆడపిల్లకు 21 సంవత్సరాలు నిండిన తరువాత 53,945 రూపాయల ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ సేవలు జిల్లాలోని అన్ని తపాలా కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ పథకాల గురించి ఇతర వివరాలకు ప్రజలు వారి దగ్గరలోని తపాలా కార్యాలయాల్లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## టిడిపి జనసేన ఆధ్వర్యంలో భవిష్యజత్తు గ్యారెంటీ



మచిలీపట్నం నవంబర్ 21 ప్రజాపాలన: ప్రజలకు గుండు కొట్టించిసవరాలు చౌకగా అమ్మినట్టుగా ఉంది ఈ ప్రభుత్వ పాలన అని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు విమర్శించారు చంద్రబాబు పవన్ బాబు షూరిటీలో రాష్ట్ర భవిష్యత్తు గ్యారంటీ అని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు తెలిపారు. 26వ డివిజన్లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న గడ్డం రాజు రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకుని జనసేన టిడిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు జనసేన టిడిపి ఉమ్మడి మేనిఫెస్టోను వివరిస్తూ రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువత పక్క రాష్ట్రాల వైపు తరలిపోతున్నారని లిపెరిగిపోతున్న నిత్యవసర ధరలు ఓవైపు విద్యుత్ ధరలు మరోవైపు పేద మధ్యతరగతి బతుకులు భారంగా మారాయని ఓటర్లకు తెలియజేశారు విలువైనఓటును,దుర్వినియోగపరచకుండాసద్వినియోగపరుచుకోవాలని బందరు అభివృద్ధి కోసంజనసేన టిడిపి రథసారథులు బండి రామకృష్ణ కొల్లు రవీంద్ర నాయకత్వాన్ని బలపరచాలని గడ్డం రాజు తెలిపారుతమ ఓటు ఎక్కడ ఉన్నదో ధ్రువీకరించుకుని బాధ్యతగా ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు నమోదు మార్పు చేర్పులకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని గడ్డం రాజు కోరారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అక్కూమంతి రాజా, వన్నె0 రెడ్డి వనవెంకట ప్రసాద్,గడ్డంరఘురామ్ తదితరులు పాల్గొన్నారు

## హరిహర పుత్ర అయ్యప్ప స్వామి విగ్రహానికి వెండి కిరీటం బహుకరణ





కారంపూడి...నవంబర్21...ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణంలోని అంకాలమ్మ గుడి నగరేశ్వర స్వామి దేవస్థానంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి విగ్రహానికి వెండి కిరీటం బహుకరించిన చలవాది మాధవరావు స్వామి వారికి వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించిన గురుస్వాములు ఈ కార్యక్రమంలో కారంపూడి మండలం అయ్యప్ప సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి.): ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు గౌరవ శాసనసభ్యులు డా??గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో మత్స్యకార సోదరులకు 5 టూవీలర్ వాహనాలు, 1 ఐచర్ వాహనాన్ని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి మాట్లాడుతూ "సంక్షేమ పథకాలతో మత్స్యకార కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాం అని రాష్ట్ర ప్రభుత్వం వారి సంక్షేమమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎంపీపీ, జడ్పిటిసి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# సీట్ల పంచాయితీ... అంత వీజీయే కాదు..

విజయవాడ, నవంబర్ 21, రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎన్నికల పొత్తుల్లో భాగంగా టీడీపీ -జనసేన సీట్ల కసరత్తు కొనసాగుతోంది. అందులో భాగంగా రెండు పార్టీల నుంచి పోటీ ఉన్న నియోజకవర్గాల పైన ముందుగా ఫోకస్ చేసారు. సమీకరణాలు..నేతల బలాబాలు అధారంగా సీట్లు కేటాయిస్తున్నారు. జనసేన నుంచి టీడీపీకి తమ పార్టీకి కేటాయించే సీట్ల పైన ప్రతిపాదనలు అందాయి. దీంతో, ఇప్పుడు టీడీపీ ఈ సీట్ల కేటాయింపు పైన కీలక నిర్ణయాలకు సిద్దమైంది.ఏపీలో టీడీపీ, జనసేన పొత్తుతో సీట్ల వ్యవహారం ఆసక్తి కరంగా మారుతోంది. రెండు పార్టీల కీలక నేతలుఒకే నియోజకవర్గంలో ఉన్నచోట ఏం జరుగుతుందన్నది ఉత్కంఠ రేపుతోంది. ఇప్పుడే సీట్లు ఎవరికనేది బయటకు చెప్పటం ద్వారా సమస్యలు వస్తాయని భావిస్తున్న రెండు పార్టీల అధినేతలు.. అంతర్గతంగా మాత్రం కసరత్తు కొనసాగిస్తున్నారు. పై స్థాయిలో గుంభనంగా ఉంటున్నా కింది స్థాయిలో సీట్లపై అంతర్గతంగా తర్జనభర్జనలు నడుస్తున్నాయి. రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ స్థానానికి టీడీపీ సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిటింగ్ ఎమ్మెల్యేలు అందరికీ సీట్లు ఇస్తామని ఆ పార్టీ అధినేత చంద్రబాబు గతంలో ప్రకటించారు. జనసేన కీలక నేత కందుల దుర్గేశ్ కూడా అదే నియోజకవర్గాన్ని ఆశిస్తున్నారు. దుర్గేశ్‌కు జనసేన నాయకత్వం ప్రాధాన్యం ఇస్తూ ఆయనకు సీటు ఇవ్వాలని భావిస్తోంది. దుర్గేశ్ కు ఈ సీటు ఖాయం అయిందనే ప్రచారం జరుగుతోంది. దుర్గేశ్‌కు రాజమండ్రి రూరల్ తప్పనిసరిగా ఇవ్వాలని జనసేన గట్టిగా పట్టుబడితే బుచ్చయ్యను రాజమండ్రి అర్బన్ లేదా రాజానగరం సీట్లలో ఒక చోటకు మార్చాల్సి వస్తుంది. ఆయన్ను మార్చలేమని టీడీపీ నాయకత్వం తేల్చిచెబితే.. దుర్గేశ్‌కు రాజానగరం కేటాయించాల్సి వస్తుంది. ఆ సీటుకు ప్రస్తుతం బొడ్డు వెంకటరమణ టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్నారు. సర్దుబాట్లలో ఈ సీటు మరొకరికి ఇవ్వాల్సి వస్తే బాధపడవద్దని ఆయనకు నాయకత్వం ముందుగానే చెప్పింది. రాజమండ్రి ఎంపీ సీటుకు ఆయన పేరు కూడా ప్రతిపాదనల్లో ఉంది. పిఠాపురంలో మాజీ ఎమ్మెల్యే వర్మ తన పని తాను చేసుకుంటున్నారు. అక్కడ జనసేన సీటు ఖాయమని తెలుస్తోంది. భీమవరం, కాకినాడ, అమలాపురం, రాజోలు, అమలాపురం, గాజువాక, పీ గన్నవరం,కైకలూరు, గిద్దలూరు, ఆళ్లగడ్డ సీట్లు ఇప్పటి వరకు జనసేనకు కేటాయించటం ఖాయమనే చర్చ సాగుతోంది. గోదావరి జిల్లాల్లోనే జనసేనకు కేటాయించే సీట్ల పైన టీడీపీ సీనియర్లలో టెన్షన్ మొదలైంది. సర్దుబాటు చేస్తారా:గుంటూరు జిల్లా తెనాలి స్థానంలో కూడా ఇటువంటి పరిస్థితే నెలకొంది. జనసేన పీఏసీ చైర్మన్, మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ గతంలో ఈ సీటుకు ప్రాతినిధ్యం వహించారు. టీడీపీ నుంచి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) కూడా ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం ఆయనే టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో మనోహర్ పోటీ చేయాలనుకుంటే తెనాలి నుంచే చేస్తారన్నది సుస్పష్టం. అవసరమైతే మరో చోటకు మారడానికి సిద్ధపడాలని రాజాకు చంద్రబాబు ఇప్పటికే సూచించారని టీడీపీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రాజాకు ప్రత్యామ్నాయంగా గుంటూరు ఎంపీ స్థానానికి ఆయన పేరు పరిశీలించే అవకాశం ఉందని అంటున్నారు. గుంటూరు సిటింగ్ ఎంపీ గల్లా జయదేవ్ ఈసారి పోటీ పైన స్పష్టత రావాల్సి ఉంది. అయితే, రెండు పార్టీల మధ్య సీట్ల పంచాయితీ సులభంగా తేలే అవకాశం మాత్రం కనిపించటం లేదు. దీంతో..రెండుపార్టీల్లోని ఆశావాహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

# తండ్రి బాటలోనే హరీశ్...



కాకినాడ, నవంబర్ 21, : ఏపీలో ఎన్నికల హడావిడి మొదలైంది.దీంతో ఆయా పార్టీలు గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టాయి. ఇకపోతే రాబోయే ఎన్నికల్లో టీడీపీ యువకులకే పెద్దపీట వేయనున్నట్లు ప్రకటించింది. 40 శాతం టికెట్లు యువతకేనని ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ వారసులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ఎన్నికల యుద్ధంలోకి దిగుతున్నారు. ఇదే కోవలో మాజీ లోక్‌సభ స్పీకర్ దివంగత బాలయోగి తనయుడు గంటి హరీశ్ మాథుర్ తన అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకునేందుకు రెడీ అవుతున్నారు. గత ఎన్నికల్లో డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే ఈసారి ఎట్టి పరిస్థితుల్లో గెలుపొందాలని కంకణం కట్టుకున్నారు. అయితే ఎంపీగా పోటీ చేయాలా? ఎమ్మెల్యేగా పోటీ చేయాలా? అన్న సందిగ్ధంలో పడ్డారు. హరీశ్ మాథుర్ ఈసారి అసెంబ్లీకి పోటీ చేయాలని ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఎంపీగా పోటీ చేసేదానికన్నా ఎమ్మెల్యేగా పోటీ చేసి ప్రజల్లోనే ఉండాలని హరీశ్ మాథుర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే టీడీపీ అధిష్టానం అటు లోక్‌సభకు పంపాలా? లేక అసెంబ్లీకి పంపాలా? పొత్తులో భాగంగా టీడీపీ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుందో అన్న ఉత్కంఠ నెలకొందిలోక్ సభ మాజీ స్పీకర్ బాలయోగి వారసుడిగా గంటి హరీశ్ మాథుర్ రాజకీయాల్లోకి ఆరంగేట్రం చేశారు. రాజకీయాల్లోకి వచ్చీరాగానే అమలాపురం లోక్‌సభకు పోటీ చేశారు. హరీశ్ మాథుర్ గెలుపు కోసం నారా లోకేశ్ సైతం రంగంలోకి దిగారు. హరీశ్ ఆ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చారు. వైసీపీ వేవ్‌లో తొలి ప్రయత్నంలోనే ఓటమి పాలయ్యారు. టీడీపీ, జనసేన పార్టీలు విడివిడిగా పోటీ చేయడంతో హరీశ్ ఓటమి పాలయ్యారు. వైసీపీ అభ్యర్థి చింతా అనురాధ చేతిలో సుమారు 39 వేల ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. గత ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ హరీశ్ మాథుర్ ఏమాత్రం దిగులుపడకుండా ప్రజల్లోనే తిరుగుతున్నారు. అమలాపురం పార్లమెంట్ ఇన్‌చార్జిగా లోక్‌సభ నియోజకవర్గం అంతటా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ పర్యటిస్తున్నారు. అంతేకాదు టీడీపీ అధిష్టానం పిలుపునిచ్చే ఏ కార్యక్రమాన్ని తూచ తప్పకుండా నిర్వహిస్తూ టీడీపీ కార్యకర్తలకు మరింత దగ్గరయ్యారు. దీంతో వచ్చే ఎన్నికల్లో మళ్లీ అమలాపురం లోక్‌సభకు పోటీ చేస్తారనే ప్రచారం జరిగింది.ఇకపోతే గంటి హరీశ్ మాథుర్ పార్లమెంట్‌కు పోటీ చేస్తారా? అసెంబ్లీకి పోటీ చేస్తారా? అనే అంశంపై పొలిటికల్ సర్కిల్‌లో చర్చ జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ పెద్దలతోపాటు జిల్లాలోని నాయకులు హరీశ్ మాథుర్‌ను మళ్లీ లోక్‌సభకు పోటీ చేయాలని సూచిస్తున్నారు. ఈసారి లోక్‌సభ నుంచి ఖచ్చితంగా హరీశ్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రస్తుతం అమలాపురం ఎంపీ చింతా అనురాధ వచ్చే ఎన్నికల్లో లోక్‌సభకు పోటీ చేసే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గంటి హరీశ్ మాథుర్ గెలుపు మరింత ఈజీ అవుతుందని ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే అధిష్టానం సైతం అమలాపురం పార్లమెంట్ ఇన్‌చార్జిగా గంటి హరీశ్ మాథుర్‌ను కొనసాగిస్తూ వస్తోంది. దీంతో హరీశ్ మాథుర్ ఎంపీగా కొనసాగుతారనే ప్రచారం టీడీపీలో సైతం ఉంది.ఇదిలా ఉంటే గంటి హరీశ్ మాథుర్ అసెంబ్లీకి పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీకి పోటీ చేసి కేబినెట్‌లో మంత్రిగా పనిచేయాలని ఆశపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలైన అమలాపురం, పి.గన్నవరం నియోజకవర్గాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇకపోతే వచ్చే ఎన్నికల్లో అమలాపురం నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు పోటీ చేయాలని భావిస్తున్నారు. అటు జనసేన నుంచి శెట్టిబత్తుల రాజబాబు సైతం టికెట్ ఆశిస్తున్నారు. అయితే అయితాబత్తుల ఆనందరావుకు టీడీపీలోని ఓ వర్గం సహాయనిరాకరణ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు జనసేన ఇన్‌చార్జి శెట్టిబత్తుల రాజబాబు నాన్ లోకల్ కావడంతో అది ఆయనకు మైనస్‌గా మారింది. డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు అమలాపురం నియోజకవర్గం హెడ్‌క్వార్టర్ కావడంతో మధ్యే మార్గంగా హరీశ్ మాథుర్‌ను బరిలోకి దించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని ఒకవైపు ప్రచారం జరుగుతుంది. మరోవైపు పి.గన్నవరం నియోజకవర్గం నుంచి కూడా గంటి హరీశ్ మాథుర్ పోటీ చేసే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. ప్రస్తుతం పి.గన్నవరం నియోజకవర్గం బాధ్యతలను పర్యవేక్షిస్తున్న వారిలో గంటి హరీశ్ మాథుర్ ఒకరు. పి.గన్నవరం నియోజకవర్గంలో అటు టీడీపీ ఇన్‌చార్జి, జనసేన పార్టీ ఇన్‌చార్జిలు లేరు. రెండు పార్టీలకు ఇన్‌చార్జిలు లేకపోవడంతో ఉమ్మడి అభ్యర్థిగా హరీశ్ మాథుర్‌ను చివరి నిమిషంలో బరిలోకి దించే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. ఒకవేళ అమలాపురం మధ్యేమార్గంగా హరీశ్‌కు ఇస్తే పి.గన్నవరం నియోజకవర్గం జనసేనకు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు జనసేన పార్టీ నాయకుడు పెనుమాల దేవీ జాన్ బాబు ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేరువయ్యారు. మె?త్తానికి గంటి హరీశ్ మాథుర్ పొలిటికల్ భవిష్యత్‌పై ఇప్పటికీ సందిగ్ధం వీడటం లేదు. గంటి హరీశ్ కుమార్ ఎక్కడ నుంచి పోటీ చేస్తారో అది క్లారిటీ వస్తే మిగిలిన టికెట్ల పంపకం అటు జనసేన ఇటు టీడీపీలకు ఈజీ అవుతుందని పొలిటికల్ సర్కిల్‌లో చర్చ జరుగుతుంది. మె?త్తానికి ఈ టెన్షన్‌కు మరికొన్ని రోజుల్లో అధిష్టానం ఫుల్ స్టాప్ పెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## చేపల స్టోరీ యే... గంగపుత్రలకు కాళరాత్రి



విశాఖపట్టణం, నవంబర్ 21, :విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో చోటు చేసుకున్న భారీ అగ్నిప్రమాదం మత్స్యకారులకు తీవ్ర విషాదాన్ని మిగిలిచింది.. మత్స్యకారులందరూ గాఢ నిద్రలో ఉండగా జరిగిన ఘోర అగ్నిప్రమాదం గంగపుత్రులకు కాళరాత్రిగా మారింది.. ఈ ప్రమాదం వెనుక కుట్ర కోణం దాగి ఉందా అనే అనుమానం స్థానికుల్లో రేకెత్తుతోంది. ఓ యూట్యూబర్ సముద్రంలో చేపల వేట గురించి స్టోరీ చేసేందుకు వీడియో చిత్రీకరించారు. ఆ తరువాత అక్కడ కొంతమంది ఆకతాయిలతో కలిసి మద్యం పార్టీ చేసుకున్నారని స్థానికులు చెబుతున్నారు. ఆ యూట్యూబర్ విదేశీ మద్యంతో పార్టీ చేసుకున్నారు. ఇక మద్యం మత్తులో ఏపీ రాజకీయాల గురించి మాట్లాడుకున్నారని.. ఈ క్రమంలో ఓ రెండు పార్టీల గురించి చర్చించుకున్న సందర్భంలో మద్యం పార్టీలో గొడవకు బీజం పడింది. అప్పటికే వారు ఏం చేస్తున్నారో.. ఏం మాట్లాడుతన్నారో తెలియని పరిస్థితిలో రాడ్లు, కర్రలతో మద్యం మత్తులో కొట్టుకున్నారు. ఈ గొడవలో ఫిషింగ్ హార్బర్‌లో తల్వార్లు ధ్వంసం అయ్యాయి. మద్యం మత్తులో రెండు వర్గాలుగా విడిపోయిన ఆకతాయలు రెచ్చిపోయారు. ఓ వర్గానికి చెందిన వారిని కొంతమంది రెచ్చగొట్టారా.. అన్న సందేహం కలుగుతుంది. యూట్యూబర్ వీడియో రికార్డ్ చేసుకొని రావాల్సింది పోయి.. మత్స్యకారులకు విదేశీ మద్యంతో పార్టీ ఇవ్వడం వెనుక కుట్ర కోణం ఉందా అని పోలీసులు విచారిస్తున్నారని సమాచారం అందుతోంది. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఒకటి కాదు రెండు కాదు సుమారు 50 బోట్లు అగ్నికి ఆహుతి అయిపోయాయి.. రూ. 40 కోట్ల వరకు ఆస్తినష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు.. ఎవరో ఆకతాయిలు చేసిన పని... వందలాదిమంది మత్స్యకార కుటుంబాలకు కడుపు కోతను మిగిల్చింది.. కన్న బిడ్డల్లా చూసుకుంటున్న జీవనాధారమైన బోట్లు కళ్ళ ఎదుట అగ్నికి ఆహుతి అయిపోవడంతో జీర్ణించుకోలేకపోతున్నారు. అగ్నిప్రమాదం జరగగానికి ఓ మందు పార్టీనే.. ఆ తర్వాత జరిగిన ఘర్షణే కారణంగా తెలుస్తోంది.. ఫిషింగ్ హార్బర్ అగ్ని ప్రమాదంపై విశాఖ జేసీ విశ్వనాథం తెలిపిన వివరాలు ప్రకారం ... కొంతమంది యువకులు మద్యం మత్తులో ఫిషింగ్ హార్బర్‌లో హంగామా సృష్టించారని తెలిపారు.. అర్ధరాత్రి మద్యం తాగి గొడవ పడి బోటుకు నిప్పంటించారు.. కొంతమంది యువకుల మీద అనుమానం ఉందన్నారు. వారికోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.. వారే అని తేలితే.. కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరోవైపు.. ఈ ప్రమాదంలో సుమారు 35 నుండి 40 బోట్లు దగ్ధమయ్యాయి.. ఆస్తి నష్టం ఎంత జరిగిందనేది అంచనా వేస్తున్నామని జేసీ విశ్వనాథం తెలిపారు. అగ్ని ప్రమాదం ఘటనలో యూట్యూబర్ పై కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నట్టుగా తెలుస్తోంది

## హోటల్స్ దగ్గర నో ఆనియన్ బోర్డు



తిరుపతి, నవంబర్ 21, :సామాన్యులకు మొన్నటి వరకు టమాటా కన్నీళ్లు పెట్టించింది ..తాజాగా ఇప్పుడు ఉల్లిగడ్డ వంతు వచ్చింది. ఈ మధ్య భారీగా ఉల్లి ధరలు పెరగడంతో సగటు సామాన్యుడికీ ఉల్లి కొయ్యకుండానే కన్నీళ్లు పెట్టిస్తుంది. ఉల్లిగడ్డ రేటు కేజీ వంద రూపాయిలకు చేరుకోవడంతో హోటల్స్ లో నో ఆనియన్ బోర్డులు దర్శనమిస్తున్నాయిసర్వ సాధారణంగా మనం తినే ప్రతి కూరలో ఉల్లిగడ్డ లేనిదీ అస్సలు కూరే ఉండదు, ప్రతి కూరల్లో ఉల్లికి చాలా ప్రాధాన్యం ఉంటుంది.అలాంటి ఉల్లి ధర ఇప్పుడు మరోసారి కొండెక్కి కూర్చుంది. సామాన్య గృహిణిలకు కోయకుండానే కన్నీళ్లు తెప్పిస్తోంది.ప్రస్తుతం కిలో ఉల్లి వంద రూపాయల వైపు పరుగులు పెడుతోంది. రిటైల్ మార్కెట్, లోకల్ మార్కెట్ లో నాణ్యత కలిగిన తెల్ల ఉల్లి గడ్డ ధర కిలో.రూ.85 నుండి 90 వరకు పలికింది. ఇక ఎర్ర ఉల్లి గడ్డ ధర కిలో రూ.70 నుండి 80 మధ్య వరకు పలుకుతోంది. ఇంకా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో ఉల్లిని అధికంగా పండిస్తుండగా.. ఇక్కడి నుంచే దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఉల్లి ఎగుమతి అవుతుంది.ఈ ఏడాది వర్షాలతో పంట నష్టం ఎక్కువ ఏర్పడటం, కొత్త పంట దిగుబడులు మార్కెట్‌కు ఎక్కువగా రాకపోగా..పాత నిల్వలు తగ్గడంతో ఉల్లి ధరలు ఇంతలా పెరుగుతున్నట్లు మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. సెప్టెంబరు మొదటి వారంలో ఉల్లిగడ్డ కిలో రూ.30 ఉండగా,రెండు నెలల్లో అమాంతం పెరిగింది. మార్కెట్‌లో ఉల్లి ధర రోజు రోజుకు పెరిగిపోతుండటంతో కొనలేక, తినలేక దాని వాడకాన్ని తగ్గించుకునే పరిస్థితి సామాన్య ప్రజలకు ఏర్పడింది.నగరాల్లో కొన్ని స్ట్రీట్ ఫుడ్ స్టాల్స్‌లో,హోటళ్లు,మరియు ఇతర ఆహార పదార్థ స్టాల్స్ లో .. నో ఆనియన్ బోర్డులు పెడుతున్నారు. ఉల్లి ధర తగ్గేవరకు ఉల్లిగడ్డ కొనకపోవటం, తినక పోవటమే మంచిదనే అభిప్రాయానికి సామాన్యుడు వారి కుటుంబాలు ఈ నిర్ణయానికి వస్తున్నారు.నవంబరు నెలాఖరు వరకు ఉల్లి రేటు పై ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంటుదని.ఆ తర్వాత ఉల్లి ధరలు తగ్గే ఛాన్స్ ఉందని మార్కెట్ నిపుణులు అంటున్నారు.

## కెవిఆర్ కళాశాల విద్యార్థికి వెయిట్ లిఫ్టింగ్‌లో సిల్వర్ మెడల్



నందిగామ నవంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి కెవి ఆర్ కాలేజీ విద్యార్థికి వెయిట్ లిఫ్టింగ్ లో సిల్వర్ మె డల్ సాధించారు శ్రీకాకుళం జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అ సోసియేషన్ ఆధ్వర్యంలో టెన్త్ సబ్ జూనియర్ బా య్స్ అండ్ గర్ల్స్ 17 టు 19 నవంబర్ 2023న గుం డు విల్లిపేట నరసన్నపేటలో జరిగినపోటీలలో నంది గామ కెవిఆర్ కాలేజ్ విద్యార్థి బిట్ర తరుణ్ ఆదిత్య 73 కేజీల విభాగంలో మొత్తం222 కేజీలు బరువు నె త్తి సిల్వర్ మెడల్ సాధించారు తరుణ్ ఆదిత్యను కా లేజీ యాజమాన్యం ఎర్రంరెడ్డి బాబురావు గోపాల కృష్ణమూర్తి ప్రిన్సిపల్ డాక్టర్ రాయప్ప ఫిజికల్ డైరెక్ట ర్ డాక్టర్ వాసిరెడ్డి మరియు గేమ్స్ కమిటీ సభ్యులు అ భినందనలు తెలియజేశారు

